నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 09, మార్చి 2025 16 పేజీలు





## అత్యంత వైభవంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరుకళ్యాణం

స్వామివారు శ్రీరామ అలంకారం

హనుమంత వాహన సేవలో దర్శనం

2లో...



# ఆయకట్టు చివరి భూములకు.. నీరందించాలి

**అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి**

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ఎమ్మెల్యేలకు ఎస్ డి ఎఫ్ నిధులు వచ్చేలా చూస్తాం**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ వేసవిలో తాగునీరు, సాగునీరు,విద్యుత్ కు ఇబ్బందులు రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి,నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. శనివారం నల్గొండ కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో ఉమ్మడి నల్గొండ జిల్లా తాగునీరు, ఇరిగేషన్,విద్యుత్ అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా, అలాగే పంటలు ఎండిపోకుండా, విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగే విధంగా సంబంధిత శాఖల సీనియర్ అధికారులు మొదలుకొని కిందిస్థాయి అధికారుల వరకు అప్రమత్తంగా ఉండాలని,క్షేత్రస్థాయి అధికారులందరూ క్షేత్రాలు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడండి

2 లో..

మిషన్ భగీరథ అధికారులు ప్రజలకు తాగునీటి ఇబ్బంది ఏర్పడకుండా ఈ ఎన్ సి స్థాయిలో పూర్తి దృష్టి సారించాలన్నారు.తక్షణ తాగునీటి సమస్యలను తీర్చేందుకు అవసరమైతే జిల్లా కలెక్టర్ల వద్ద నిధులు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి వెసులుబాటు కల్పిస్తామని,అలాగే ముఖ్యమంత్రితో చర్చించి శాసనసభ్యులకు ఎస్ డి ఎఫ్ కింద నిధులు ఇచ్చేలా చర్చిస్తామన్నారు. ఇరిగేషన్ కి సంబంధించి ఒక ఎకరం పొలం ఎండిపోకుండా ఆయకట్టు చివరి



## కాజీపేట డివిజన్ ఏర్పాటు చేయండి

కొత్త రైల్వే లైన్లను మంజూరీ చేయండి

కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

8లో..



## రాజీ పరిష్కారం అప్పీలు లేని తీర్పు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు

9లో..





# అన్నదాత కంట.. కన్నీరు

2 లో..

## బీటలు పారుతున్న పంటపొలాలు

భువనగిరి, ప్రభాతవార్త : భూగర్భజలాలు పాతాళానికి పడిపోవడంతో బోరుబావులు ఎండిపోయి పంటపొలాలన్ని ఎండిపోతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో అనేక గ్రామాల్లోని అన్నదాతలు కరువు కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నారు. నెర్రలు చాచిన నేలలతో పంటపొలాలు ఎడారిని తలపిస్తున్నాయి. భూగర్భ జలాలు అడిగంటి బోర్లన్ని ఎండిపోతున్నాయి. వందల అడుగుల లోతు బోర్లు వేసినా దుమ్ముతోనే నిండిపోతున్నాయి. పాతాళ గంగను పైకి తీసుకురావడానికి భగీరథ ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోవడంతో కళ్ళ ఎదుటనే చేతికి అంది వచ్చిన పంటలు బీటలు బారి ఎండిపోతుండడంతో గుండెలు బాధుకుంటున్నారు.

వాకిలిని చూసి ఇంటిని అంచనా వేయవచ్చు. ఇదే మాదిరి పొలాలు చూసి రైతుల బాగోగులను తెలుసుకోవచ్చు. జిల్లాలో అనేక ప్రతికూల పరిస్థితుల కారణంగా అన్నదాతలు అల్లాడుతున్నారు. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా

-చేతులెత్తేస్తున్న ఇరిగేషన్ శాఖ

-ఆశలు అడియాశలే

-ఎక్కడ చూసినా బోరుబావుల డ్రిల్లింగ్ దృశ్యాలే

-కోతకు ముందే మూగజీవాలకు మేత

-కరువు కోరల్లో కర్షకులు విలవిల

## ఆయకట్టు చివరి భూములకు నీరందేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి..)

అందించి పంటలు కాపాడాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు కాలువలపై పర్యటించాలని, అలాగే వ్యవసాయ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తిరిగి ఎప్పటికప్పుడు నీటి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కింద ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని సరైన విధంగా పర్యవేక్షణ చేసి అందరికీ వచ్చేలా చూడాలని చెప్పారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సమస్యలు రాకుండా ఎల్లప్పుడూ క్షేత్రస్థాయిలోనే తిరిగి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మూడు సమస్యలపై మనసుపెట్టి పనిచేయాలని, అదేవిధంగా ప్రజాప్రతినిధులు సైతం మండల స్థాయి అధికారులను వెంట తీసుకుని వెళ్లి గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ వేసవిలో పై మూడు అంశాల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు మనసుపెట్టి పనిచేసే సమన్వయంతో కృషి చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తక్షణం తాగునీటి అవసరాలకు జిల్లా కలెక్టర్ల వద్ద ప్రతి జిల్లాకు కనీసం 5 కోట్లు, నల్గొండ జిల్లా విస్తీర్ణం పెద్దగా ఉన్నందున 15 కోట్ల నిధులు ఉంచాలని, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎక్కడ తాగునీటి సమస్య ఉంటే అక్కడికి వెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. సాగునీటికి సంబంధించి నిర్వహణ మేనేజ్మెంట్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, మేజర్ ప్రాజెక్టులు, కెనాల్స్ పై ఖచ్చితంగా నిర్వహణను చూడాలని, ఏ ఎం ఆర్ ప్రాజెక్టు కింద కెనాల్ విస్తరణ, లైనింగ్ చేపడితే సమృద్ధిగా నీరు అందించవచ్చని, ఉదయ సముద్రం మేజర్ కెనాల్ పూర్తి చేసి చెరువులకు నీరు అందిస్తే సాగునీటి సమస్య రాదని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కేనాలపై వందలాది మోటర్లు ఏర్పాటు చేసుకున్నారని, అలాగే అవసరం లేకున్నా నిరంతరం పవర్ బోర్లు నడుస్తున్నాయని, దీనివల్ల విద్యుత్ తో పాటు నీరు వృధా అవుతుందని, వీటిని నియంత్రించే విషయమై అధికారులు ఆలోచించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద కెనాల్స్ లో చిన్న చిన్న పనులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆయన సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో విద్యుత్ కు ఎక్కడ సమస్య లేదని, అయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు ఈ వేసవిలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు వేసవిలో కష్టమైనప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్లు తాగునీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, అందుబాటులో ఉన్న నిధులను ప్రతి గ్రామానికి 10 నుండి 15000 రూపాయల చొప్పున తక్షణమే గ్రామాలలో అందుబాటులో ఉంచి ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉత్పన్నమవుతే వెంటనే ఆ నిధుల ద్వారా పరిష్కరించాలని తెలిపారు. శాసనసభ్యులు సైతం వారి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి తాగునీటి కోసం నిధులు కేటాయించాలని కోరారు. సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలోని తాగునీరు, ఇరిగేషన్, విద్యుత్ పరిస్థితులను సమావేశానికి వివరిస్తూ జిల్లాలో 1775 గ్రామాలు ఉన్నాయని, ప్రతిరోజు 140 ఎం ఎల్ డి తాగునీరు అవసరం ఉందని, విలీన గ్రామాలలో తప్ప ఎక్కడ సమస్య లేదని, అయితే తాగునీటి బోర్లు, చిన్న చిన్న మరమ్మతులకు అలాగే పైపులైన్ మరమ్మతులు తదితర వాటికి ఎస్ డి ఎఫ్ కింద పది కోట్ల 30 లక్షల రూపాయలు కావాలని, జిల్లాలో 26 సమయాత్మక గ్రామాలను గుర్తించినట్లు వెల్లడించారు. విద్యుత్ కు సంబంధించి సమస్యలు లేవని, సబ్ డివిజన్ వారిగా సమీక్షించి 250 ట్రాన్స్ఫార్మర్లు కావాలని గుర్తించడం జరిగిందని, 9 క్విక్ రెస్పాన్స్ టీం వాహనాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ కింద నాగార్జునసాగర్ ద్వారా రెండు పంటలకు సాగునీరు ఇస్తున్నామని, వచ్చే పది రోజుల వరకు ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా కొనసాగుతుందని, ఆ తర్వాత శ్రీశైలం నుండి సాగునీటిని విడుదల చేయాల్సి ఉందని ఈ విషయంపై చర్యలు తీసుకునే విధంగా మంత్రుల దృష్టికి తీసుకు వచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ లు వారి జిల్లాలకు సంబంధించిన తాగునీరు, ఇరిగేషన్, విద్యుత్ పరిస్థితుల పై మంత్రులు, శాసనసభ్యులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ 3 అంశాలపై చర్చ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వివిధ విషయాలను తెలియజేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ కింద 100 లీటర్ల నీరు అందడం లేదని, తన నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో బోర్ల ద్వారా కూడా తాగునీటి సరఫరా అవుతున్నదని, బోర్ నీళ్లు, తాగునీరు కలిసిపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కొన్నిచోట్ల కొత్త బోర్లు అవసరం ఉన్నాయని తెలిపారు. ఇరిగేషన్ పై చర్చ సందర్భంగా పిల్లాయిపల్లి, బునియదిగాని పల్లి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. బస్వాపురం ఆర్ అండ్ ఆర్ కింద వశీకరణ చెల్లింపులు వెంటనే చేయాలని, కాలువల్లో గుర్రపుడెక్క తీయాలని, కాలువలపై ఏర్పాటు చేసిన మోటార్లను నియంత్రించాలని కోరారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ మాట్లాడుతూ సుదర్శ పురం వాటర్ ట్యాంక్ ను పూర్తిచేయాలని, మోత్కూరు జనాభాకు అనుగుణంగా తాగునీటిని సరఫరా చేసేందుకు పైప్లైన్ దయా పెంచాలని, అలాగే తండాలలో బోర్లు చెడిపోయి ఇబ్బంది పడుతున్నారని వాటికి నిధులు ఇవ్వాలని, ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని కోరారు. ఇరిగేషన్ పై చర్చ సందర్భంగా జాలిపురం వరకు సాగునీరు ఇచ్చేందుకు మరో రెండు మూడు రోజులు సాగునీటిని సరఫరా చేయాలని కోరారు. ఎస్సారెస్పీ కింద బిక్కమల్ల వరకు నీరు రావడంలేదని, నూతనకల్ దాటి నీరు వెళ్లాల్సిన అవసరం ఉందని, కాలువలో జంగిల్ కటింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం తన నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలలో తాగు నీటి కొరత వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డారని, ప్రస్తుతం తండాలలో బోర్ల ద్వారా తాగునీరు తెచ్చుకుంటున్నారని, కొత్త బోర్లు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని, అలాగే అద్దె బోర్ల రేట్లు పెంచాలని, నిడమనూరు చెరువును నీటితో నింపితే నిడమనూరు, హాలియా మున్సిపాలిటీకి తాగునీరు అందుతుందని అన్నారు. దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా లో భాగంగా క్రిటికల్ గ్యాస్ ని పూర్తి చేయాలని, పెళ్లిపాకల ప్రాజెక్టు కింద ఏజెన్సీకి జీతాలు చెల్లించాలని, ప్రతి గ్రామంలో అద్దె బోర్లు తీసుకునేందుకుగాను టీంలు ఏర్పాటు చేయాలని, తాగునీటి కోసం జిల్లా కలెక్టర్ల వద్ద నిధులను ఏర్పాటు చేయాలని కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ తాగునీటి కోసం ప్రతి నియోజకవర్గానికి కొద్ది మొత్తంలో నిధులను కేటాయించి జిల్లా కలెక్టర్ నియంత్రణలో ఉంచాలని, గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యలు ఏర్పడితే పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు వెంటనే ఏర్పాటు చేసే విధంగా వారి దగ్గర నిధులు ఉంచాలని, తన నియోజకవర్గంలో 2,3 గ్రామాలలో తీవ్రమైన నీటి ఎద్దడి ఉందని, వాటికి తాగునీటి వనరులను గుర్తించి తాగునీటిని సరఫరా చేసే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ పై చర్చ సందర్భంగా ఏఎంఆర్పి ద్వారా తక్కువ మొత్తంలో కాలువలకు సాగునీరు వస్తున్నదని, అలా కాకుండా మరో 10 రోజులపాటు నీరు వదలాలని, బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద జాతీయ రహదారి క్రాసింగ్ కు అనుమతి తీసుకోవాలని మంత్రులతో కోరారు. విద్యుత్ సరఫరాలో ఆయా గ్రామాల నుండి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ ఏజెన్సీకి బకాయిలను వెంటనే చెల్లించాలని, దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడలో తండాలు ఎక్కువగా ఉన్నాయని, గత సంవత్సరం అద్దె బోర్లకు చెల్లించిన మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇరిగేషన్ పై చర్చ సందర్భంగా వజీర్ బాగ్ కాల్వ చివరి వరకు సాగునీరు ఇవ్వాలని, డి40 కింద నీరు రావటం లేదని కోరగా ఈ విషయంపై ఇంచార్జి మంత్రి స్పందిస్తూ ముందుగా కాలువల చివరలో ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించిన తర్వాత పై భాగాన ఉన్న వాటికి తర్వాత అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సాగునీటి అధికారులు పర్యవేక్షిస్తే ఇలాంటి సమస్యలు రావాలని తెలిపారు. ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గుండాల మండలంలో 50 శాతం పంటలకే నీరు వస్తున్నదని, మరో వారం రోజులపాటు 200 క్యూసెక్కుల నీరు వదిలితే ఆత్మకూరు ప్రాంతంలోని చివరి ఆయకట్టుకు సాగునీరు వస్తుందని కోరారు. కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి మాట్లాడుతూ మునుగోడు వరకు సాగునీరు అందించాలని, ఇరిగేషన్, అగ్రికల్చర్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల నీటి విషయంలో స్పష్టత లేదని తెలుపగా, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రతిరోజు నివేదికను ఇవ్వాలని, జిల్లా కలెక్టర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. విద్యుత్ పై జరిగిన చర్చ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ లైను డిస్ట్రిబ్యూటర్లు, కండక్టర్లు, కేబుల్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని కోరారు. మిషన్ భగీరథ ఈ ఎన్ సి కృపాకర్ రెడ్డి, ఇరిగేషన్ ఈ ఎన్ సి హరిలాల్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఆయా విషయాలపై జరిగిన చర్చ సందర్భంగా వివరాలను తెలియజేశారు. జిల్లా ఎస్ ఎస్పీ శరత్చంద్ర పవర్, అడిషనల్ కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో పాటు, జిల్లా అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మోడల్ ఇందిరమ్మ గృహాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసన మండల ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, నలగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి లను వారు ఘనంగా సన్మానించారు.

## అన్నదాత కన్నీరు

(మొదటి పేజీ తరువాయి..)

పరిధిలోని గుండాల, ఆత్మకూరు(ఎం), మోటకొండూర్, మోత్కూరు, భువనగిరి, తదితర మండలాల్లో ఎక్కడ చూసినా, ఏ పల్లె చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోయి నెర్రలు పారిన పొలాలే దర్శనమిస్తున్నాయి. గుండాల మండలంలోని తుర్కలాషాపురం, గుండాల, మరిపడగ, గంగాపురం, సీతారాంపురం, వెల్మజాల, కొమ్మాయిపల్లి, తదితర గ్రామాలు భూగర్భ జలాలు అడుగంటి పోయి గత్యంతరం లేక కోతలకు ముందే మూగ జీవాలకు మేతకు మేపుకోవాల్సిన దుస్థితి దాపురించినా సాగునీటి జలాలను విడుదల చేయాల్సిన ఇరిగేషన్ శాఖ చేతులెత్తేసింది, ఏ పల్లె చూసినా కరువు కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నా కర్షకుల కన్నీళ్ళే కనిపిస్తున్నాయి. చెరువులకు సమీపంలోనే మొదటి పొలాలు సైతం బీటలు పారి చిరుపొట్ట దశల్లో ఎండిపోతున్నా పంటలను కాపాడుకోవడానికి దొరికిన చోటెల్లా అప్పులు, సపులు చేసి బోరుబావులతో, నాలుగైదు బోర్లను ఒక్కొక్క రైతు వేస్తున్నా దుమ్ము వస్తుంది తప్ప చుక్క నీరు పైకి రావడం లేదు. ఇంతటి సమస్యల సుడిగుండం నడుమ కొట్టుమిట్టాడుతున్నా అన్నదాతలను హక్కున చేర్చుకోవడానికి పాలకులు కనికరం చూపడం లేదని రైతు కుటుంబాలు బోరున విలపిస్తున్నాయి. తలాపునే కోట్లాది రూపాయలతో రిజర్వాయర్ నిర్మించినప్పటికి చెమట చుక్క వదలకపోతుండడంతో సాగునీటి కాలువలు పిచ్చిమొక్కలతో నిండి వెలవెలపోతున్నాయి. కనీసం మూగ జీవాలను కాపాడుకోవడానికి అన్నదాతలు పటరాని పాట్లు పడుతున్నారు. ఊర్లకు ఊర్లే సాగునీటి వనరులు లేక పంటలన్ని ఎండిపోతున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూసి అదికారే కరువయ్యారు. ఏ పల్లెలో చూసిన భూగర్భ జలాల కోసం డ్రిల్లింగ్ చేస్నుత్న బోరు బావుల దృష్యా, ఎండిన పొలాలు, కోతకు ముందే మూగజీవాలను మేపుతున్న కన్నీటి వెతల దృష్యాలే కనిపిస్తున్నాయి. కరువు కోరల్లో అలాడుతున్న అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వం, ఎండిపోయిన పంటలను పరిశీలించి నష్టపరిహారం అందించి ఆదుకునేలా నివేదికలను తయారు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అత్యంత వైభవంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరుకళ్యాణం

**యాదగిరిగుట్ట మార్చి 8 ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 1 నుండి 11 వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయి. శనివారం ఆలయములో నిత్యారాధనల అనంతరము ఉదయం గం.900లకు స్వామి వారు శ్రీరామ అలంకారము హనుమంత వాహన శేవలో భక్తులకు దర్శనం ఇచ్చాడు .బ్రహ్మోత్సవములలో భాగంగా ఉదయం స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము స్వామి వారిని శ్రీరామ అలంకారము హనుమంత వాహన శేవలో అలంకరించి ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు అత్యంత వైభవముగా ఆలయ తిరువీధులలో ఊరేగించారు. శ్రీ స్వామి వారు ఆదర్శ పురుషోత్తముడిగా శ్రీరామ అలంకారములో హనుమద్వాహనారూఢుడై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంకాల కార్యక్రమములు : సాయంకాలము గం.800లకు శ్రీస్వామి వారిని గజ వాహన శేవ లో శ్రీ స్వామి వారిని, అమ్మవారలను అలంకరించి బ్రహ్మోత్సవాలలో తిరు కళ్యాణ మహోత్సవమును అత్యంత వైభవంగా నిర్వహించిన ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణికులు ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, స్థానికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తిరు కళ్యాణాన్ని కనులారా వీక్షించి భక్తి పరవశంలో మునిగిపోయారు .గజ వాహన శేవ, శ్రీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవ ప్రత్యేకత :శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవము జగత్ కళ్యాణ కారకమని ఆగమ శాస్త్రములు లో పేర్కొన్నారు . స్వామి వారు గజవాహనారూడుడై కళ్యాణ మండపమునకు స్వామివారిని సేవలో తీసుకువచ్చి .

ఆర్చక స్వాములు స్వామి వారిని, అమ్మవారలను ఎదురు, ఎదురుగా వేంచేపు చేసి విష్వక్సేన ఆరాధన మొదలుకొని కళ్యాణము వరకు వేడుకలను నిర్వహించారు. గజ వాహనముపై స్వామి వారు విచ్చేయుటలో అనేక అంతరార్థములు కలవు. ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే వైదిక ప్రార్థన నిర్వహించారు. బ్రహ్మశ్రీ మైలవరపు శ్రీనివాసరావు హైద్రాబాద్ వారిచే నవనారసింహ క్షేత్ర వైభవము గూర్చి ఉపన్యాసం నిర్వహించారు. శ్రీమతి పురాణం విజయలక్ష్మి ,

రాజమండ్రి వారిచే సుగ్రీవ పట్టాభిషేకము అను హరికథ నిర్వహించారు. కౌటూరి గాయత్రి , ఖమ్మం వారిచే భక్తి సంగీతం నిర్వహించారు. నృత్యాంజలి డాన్స్ ఇనిస్టిట్యూట్, హైద్రాబాద్ వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించారు. శ్రీ వేంకట అన్నమాచార్య ప్రాజెక్ట్ బృందం, హైద్రాబాద్ వారిచే శ్రీ స్వామి వారి సేవ 10 మంది కోలాట నిత్యం నిర్వహించారు. ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు. ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.

# సాందీప్ సేవలు ప్రశంసనీయం

### ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**నల్లగొండ, మార్చి 8, ప్రభాతవార్త** సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సామాజిక అభ్యున్నతి కోసం సాందీప్ కోణం స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు ప్రశంసనీయ మైనదని తెలంగాణ రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలోని ఆయన చాంబర్ లో శనివారం సాందీప్ కోణం నిర్వహిస్తున్న కోణం పౌండేషన్ యొక్క కెస్కిల్ యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలన్న తృష్ణతో స్థాపించిన కోణం పౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల ప్రతిభకు మెరుగులు దిద్దటం నిజంగా అభినంద నీయమన్నారు. పాఠశాల విద్యార్థులకు కృత్రిమ మేథస్సును విని యోగిస్తూ వారి అభ్యసన స్థాయిని పెంచేందుకు ప్రయత్నాం చాలా సంతోషంగా ఉందన్నారు. మరీ ముఖ్యంగా బాలికల సాధికారత కోసం రూపొందించిన కృత్యాలు ఆ సంస్థ సేవా తత్పరతకు అద్దం పడుతున్నా యన్నారు. నల్లగొండ జిల్లాలో వికసించిన కోణం ఫౌండేషన్ సేవలను యావత్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతం చేయాలని, అందుకోసం ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహాన్ని అందజేస్తామన్నారు. కోణం ఫౌండేషన్



వ్యవస్థాపకులు, కెస్కిల్ యాప్ సృష్టికర్త సాందీ కోణం మాట్లాడుతూ ఈ యాప్ కృత్రిమ మేథస్సు ఆధారితంగా రూపొందించినదని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వారి భాషా వికాసాన్ని మరింత మెరుగుపరచు కునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈయాప్ ను గణితం, సైన్స్ లకు కూడా అన్వయింపజేయనున్నట్లు వివరించారు. గడచిన తొమ్మిదేళ్లుగా తమ సంస్థ ప్రయోగాత్మకంగా నిర్వహించిన కృషి ఫలితాలను త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు కూడా ఉన్నారు.

# సాగునీటి, తాగునీటి సమస్యలపై సమీక్షా



**కట్టంగూర్,మార్చి 8, ప్రభాతవార్త** కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వి.కోటేశ్వర్ రావు వివిధ శాఖల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సాగునీటి, తాగునీటి సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని భూగర్భ జలాలు అంతరించుచున్నడంతో రాబోయే మూడు నెలలు ప్రణాళికల రూపొందించుకోవాలని, మండలంలో సాగునీటి సమస్య, తాగునీటి సమస్య లేకుండా చేయాలని ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖలకు పలు సూచనలు ఇచ్చారు. తాగునీటి శాఖ వారికి ముఖ్యంగా సాగునీటి కాలువలో చెత్తా చెదారాలను తొలగించాలని , జంతు కలేబరాలు లాంటివి ఏమి లేకుండా చూడాలన్నారు.అలాగే మిషన్ భగీరథ, ఇంట్రా, గ్రిడ్ అధికారులకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఏమైనా రిపేర్ లో ఉన్న బోర్లని వెంటనే మరమ్మత్తు చేయించాలని మిషన్ భగీరథ శాఖ వారిని సూచించారు. అలాగే విద్యుత్ శాఖ వారిని కూడా విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలని వారికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.జ్ఞాన ప్రకాష్ రావు, కట్టంగూరు మండల ఇన్చార్జ్ ఎంపీఓ చింతమల్ల చలపతి, మిషన్ భగీరథ ఏఈలు అశోక్, నవీన్, ఇరిగేషన్ ఏఈ రాజశేఖర్ రెడ్డి గారు, విద్యుత్ శాఖ ఏఈ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి వనం వెంకటేశ్వర్లు, ట్రెజరరీ సాయి కృష్ణ యాదవ్, సిగ శీను, అనిల్, వడ్లకొండ అశోక్ గౌడ్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి అపారం

### మహిళా కాంగ్రెస్ నాయకురాలు రెడ్డిపల్లి వెంకటమ్మ,మాద పద్మ

**కట్టంగూర్, మార్చి 8, ప్రభాతవార్త** సృష్టికి మూలం స్త్రీమూర్తులు అని కట్టంగూర్ మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మాద పద్మ యాదగిరిలు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కట్టంగూర్ మాజీ జడ్పిటిసి మాద యాదిగిరి గృహంలో మహిళలతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ మాద పద్మయాదగిరి మాట్లాడుతూ మహిళాశక్తి అపారం అని సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే అద్భుతంగా రాణిస్తారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారతకు అన్ని విధాల అండగా నిలుస్తుందని, తెలంగాణలో మహిళా సంక్షేమం, భద్రత కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోం



దన్నారు. ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో పని చేస్తుందని, తమ తమ రంగాల్లో మహిళలు మరిన్ని విజయాలను సాధిస్తూ, అందరికీ స్ఫూర్తిగా నిలవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అయితగోని ఝాన్సీ, తేలు వసంత, అయితగోని సైదమ్మ, దోరేపల్లి పద్మ, కానుగు విజయ, వీరమల్ల మమత, అయితగోని శ్రీలత, పొడిచేటి మంజుల, మునుగోటి మధుమతి, మైనం ఉమ, మేడి ప్రేమలత, మేడి సైదమ్మ, చెవుగోని సంధ్య, గుల్లి సంధ్యారాణి, గుండు ఉమా, బోయపల్లి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న రంగాలలో మహిళలు రాణించడం అభినందనీయం



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 8:** ఒకవైపు కుటుంబ బాధ్యతలు మోస్తూనే మరోవైపు విభిన్న రంగాలలో మహిళలు రాణించడం అభినందనీయమని హాలియా మార్కెట్ ఛైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డిలు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హాలియా మార్కెట్ యార్డ్ లో, వజ్రతేజ రైస్ ఇండస్ట్రీలో, పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో తమ విధులను ఎంతో బాధ్యతా యుతంగా నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారని కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతున్నట్లు తెలిపారు. అనంతరం మహిళలు మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ, చెన్ను సౌజన్య రెడ్డి, నవ్య, భవాని, వెన్నెల, విమల, స్వర్ణలత, ఆఫ్రిన్, హారిక, తదితరులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యడవెల్లి నరేందర్ రెడ్డి, మండల విద్యాధికారులు గుండా కృష్ణమూర్తి, తరి రాము, శ్రీనివాస్, వజ్రతేజ డైరెక్టర్స్ చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కుకడపు రమేష్, కరుణాసాగర్, హేమంత్, హాలియా, నిడమనూర్ రైస్ మిల్లర్స్ జనరల్ సెక్రెటరీ పేలపూడి బాలకృష్ణ, మలిగిరెడ్డి రామాంజిరెడ్డి, కోట నాగిరెడ్డి, సుదర్శన్ గురు ప్రసాద్ చంద్రశేఖర్ శేఖర్, మహేష్, పవన్ కుమార్, యడవల్లి రాంబాబు, చల్లా హనుమంతరెడ్డి, వర్కాల ఆదిరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుడి అరెస్టు

**డిండి, మార్చి 8, ప్రభాతవార్త** చోరీ కేసులో నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిండి ఎస్ఐ రాజు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం ఈనెల ఏడో తేదీన డిండి కి చెందిన కొలువుల మల్లయ్య ఇంటిలో చోరీ అయిన విషయం విధితమే. కాగా ఇట్టి చోరీకి పాల్పడిన వ్యక్తి సమీప బంధువు కావడం గమనార్హం. ఈ కేసులో నిందితుడు అవుజా హరీష్ ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 6.5 గ్రాముల బంగారు బుట్టలు, కమ్మలు, 23 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రానున్న వేసవి నేపథ్యంలో ప్రతి ఒక్కరు చోరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# మహిళలను సన్మానించిన జానా, జైవీర్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 8:**



ఇటీవల వివాహమైన హాలియా జెడ్పీహెచ్ఎస్ పిడి వెంకట్రాంరెడ్డి కుమారుడిని ఆశీర్వదించడానికి హాలియాలోని వారి ఇంటికి రాగా ఈ సందర్భంగా అక్కడ ఉన్న మహిళలను మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించాలని మహిళలను శాలువాలతో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిలు సన్మానించారు. సన్మానించిన వారిలో శాగం పద్మ, కోడుమూరు పద్మ, నాగమణి, నూతన వధువును సన్మానించారు. వారి వెంట పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, శాగం పెద్దిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కోడుమూరు వెంకటరామిరెడ్డి, పేరు దేవస్థానం ఛైర్మన్ రి క్కల కొండారెడ్డి, కుందూరు రాజేందర్రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళలు మానవాళి వెలుగులు

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 8:**



మహిళలు మానవాళి వెలుగులని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. శనివారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామం లో పి ఆ ర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎ ఎన్ ఎం షేక్ గౌసియా, చల్మారెడ్డిగూడెం, నాయుడు పాలెం, కొట్టాల, హజారిగూడెం గ్రామాల ఆశా వర్కర్ల లను అనుముల మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వద్య రామకృష్ణ ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు మానవాళి వెలుగులు అని అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెందుతున్నారని దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ప్రశంసనీయం అని అన్నారు. కార్యక్రమంలో చల్మారెడ్డిగూడెం, నాయుడు పాలెం పంచాయతీ కార్యదర్శి రమేష్, పల్లె దవాఖానా వైద్యాధికారి ఎన్.నాగరాజు, సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎం పి టి సి రమావత్ సర్దార్, మాజీ సర్పంచ్ యడవెల్లి సాంబయ్య ,తెలగంశెట్టి విజయరామరావు, మాజీ వార్డు సభ్యురాలు తెలగంశెట్టి సుజాత, ముడావత్ రమేష్, సంకు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**దేవరకొండ, మార్చి 08, ప్రభాతవార్త:** పట్టణంలో ఉన్న క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ సి. రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అన్వర్ హుస్సేన్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర తదితర విషయాల గురించి వివరించారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిభిరం

**నాంపల్లి,8మార్చి,ప్రభాతవార్త:**

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్య శిభిరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కంటి సమస్యలు ఉన్నవారికి ప్రతి గ్రామం నుండి రావాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు.

# మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: జడ్జిలు సురేష్, భవ్య

*. కోదాడ, మార్చి 8, ప్రభాతవార్త:*
మహిళల రక్షణకు చట్టాలు ఉన్నాయని మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్,జూనియర్ సివిల్ జడ్జి భవ్య లు అన్నారు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ కోర్టు హాల్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. మహిళల పట్ల



అఘాయిత్యాలు జరగకుండా వ్యక్తుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాలన్నారు. సమాజ సంక్షేమం, సమాజ గమనం స్త్రీ తోనే ముడిపడి ఉందన్నారు. మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి అధ్యక్షతన జూనియర్ సివిల్ జడ్జి భవ్య కు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, ధనలక్ష్మి హేమలత ,రమాదేవి రజని బాదేదుర్గ, శిల్పా, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య,ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్లు పంపిణీ



*నడిగూడెం, మార్చి 8, ప్రభాతవార్త:*
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఉపాధి కూలీలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం మండల కేంద్రంలో ఉపాధి కూలీలు తము పని చేస్తున్న వర్క్ సైట్ వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించు కొని నడిగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ పద్మను ఉపాధి కూలీలు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సమాన వాటాకై పోరాడాలని తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*)నడిగూడెం, మార్చి 8, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు నడిగూడెం మండల శనివారం చీమ గురువయ్య భవన్లో ఏనుగుల వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పదిహేను మాసాలు దాటినప్పటికీ ఒక్క వాగ్దానం కూడా అమలు జరగలేదని ఆయన విమర్శించారు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితి ఏర్పడ్డాయని పంట పొలాలకు నిరంతక పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు లిఫ్టుల ద్వారా చివరి భూములకు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు వెంటనే పనులు ప్రారంభించి ఉపాధి పథకం ద్వారా పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఈ యొక్క సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు కొరట్ల శీను డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ లతిమ్ సాబ్ మస్తాన్ సైదా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఘన సన్మానం



*మునగాల మార్చి 9 ప్రభాతవార్త*
మండల పరిధిలోని మాధవరం లో మహిళా దినోత్సవ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పలువురిని అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయ్యాలు మాట్లాడుతూ మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించడంలో పురుషులు సహకారం అవసరమన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా పలు క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏపీఓ శైలజ మాదారం మాజీ సర్పంచ్ విజయలక్ష్మి కార్యదర్శి అక్షిత ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కానిస్టేబుల్ జ్యోతి కి ఘన సన్మానం



*మునగాల మార్చి 9 ప్రభాతవార్త*
మునగాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ను మహిళా దినోత్సవం సందర్భంగా జ్యోతి ని ఎస్సై ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు. పోలీస్ శాఖల్లో విధి నిర్వహణ కష్టాలు తెలిసి మహిళలు ఈ శాఖ ఎంపిక చేసుకోవడం పట్ల అభినందించారు. ప్రజాసేవలో పలు శాఖలో కల్లా పోలీస్ శాఖ చేస్తున్న సేవలను గుర్తింపుగా మహిళలు ఎంచుకోవడం అభినందనీయమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను వారి యొక్క మనోభావాలు దెబ్బ తినకుండా ప్రవర్తించాలన్నారు. మహిళలను గౌరవించడం మన సంప్రదాయం అన్నారు. అనంతరం తోటి సిబ్బంది జ్యోతి కి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి ,రత్నం, సిబ్బంది శివ, రాంబాబు, గురు స్వామి పాల్గొన్నారు.

## కిట్స్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




*కోదాడ, మార్చి 8, ప్రభాతవార్త:*
స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీవాణి, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సూర్యాపేట హాజరై మాట్లాడుతూ ఆధునిక మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారని మరియు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారన్నారు . అదేవిధంగా ఈ కార్యక్రమానికి మరో అతిథిగా వచ్చిన మహిళ పైలట్ కుమారి.ఉయ్యాల ఖ్యాతి గారు మాట్లాడుతూ మహిళలు ఈరోజున అన్ని రంగాలలో రాణిస్తున్నారని విద్యార్థులకు వివరించారు. అడ్వకేట్ రాధాకృష్ణమూర్తి పాల్గొని విద్యార్థిని లకు విలువైన సలహాలనుసూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్ నాగార్జున్ రావు విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డులపై అవగాహన

*నడిగూడెం, ప్రభాతవార్త:*



నడిగూడెం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ శ్రమ్ శ్రమ ఏవ జయితే ఆధ్వర్యంలో లేబర్ కార్డులపై సిఎస్సి సెంటర్ నిర్వాహకులు మేకల నాగరాజు శనివారం మహిళలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంఘటిత రంగా కార్మికుల ఈ ఈ శ్రమ్ పోర్టర్లో ప్రతి మహిళా పేరు నమోదు చేసుకోవాలని, దాని ద్వారా వచ్చే లబ్ధికు సంబంధించిన కరపత్రాలు మహిళలకు ఇస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు

*చిలుకూరు మార్చి 8 ప్రభాతవా ర్త*




మండల కేంద్రంలోని బాపూజీ శాఖ గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తేనే సమాజానికి నిజమైన అభివృద్ధి వికాసం సిద్ధిస్తుందన్నారు మహిళ గౌరవించడం అందరి బాధ్యత అని మహిళా సాధికారత దేశానికి అవసరం అన్నారు ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మండవ కనకమ్మ సాగి ఉమా మహమూద బేగం ఎడవెల్లి పుల్లారావు ఎస్. కె సోందుమియా కొండా నరేష్ తదితరులు పాల్గొన్నారు పోలీస్ స్టేషన్. ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పోలీస్ స్టేషన్ ఎంపీడీవో కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళ ఉద్యోగులను సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు ఎస్సై సురభి రాంబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



*నడిగూడెం, మార్చి 8, ప్రభాతవార్త:*
స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహిళలు అంద వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. గురుకుల పాఠశాలలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మహిళా దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి ఉమారెడ్డి, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం

*మునగాల మార్చి 8 ప్రభాతవార్త (*
బహ్మోత్సవాలకు రేపాల లక్ష్మీ నరసింహా ఆలయం ముస్తాబు చేసినట్లు ఆలయ అధ్యక్షులు సారిక రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 18 వరకు రేపల్లె లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9న స్వామి వారు సిరిపురం నుంచి రేపాలకు రాక తలక్కం కార్యక్రమం 10 అధ్యయనోత్సవం 11 పరమపదోత్సవం 12 గరుడ ముద్దా 13 డోలత్సవం, ఎదురుకోళ్ల ఉత్సవం, స్వామివారి కళ్యాణం ,14 లక్ష కుంకుమార్చన, గరుడసేవ , 15 రథోత్సవం ,16 చక్రతీర్థం పూర్ణాహుతి ధ్వజారోహణం దోపు ఉత్సవం ,17 గాందోలి (వసంతోత్సవం)18 పవళింపు సేవ స్వామివారుసిరిపురం వేయించేయుట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు చివలూరి రామకృష్ణ చార్యులు, విబాసన చార్యులు, సాయి కృష్ణమాచార్యులు ముడుంబై వెంకట నరసింహా చార్యులు ఆధ్వ ర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాం టి అసౌకర్యాలు గురికాకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో ఆథురై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి

*అడ్డగూడూరు, మార్చి08, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారము ఆయన చిన్నపడిశాలలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. రుణమాఫీ చేయకుండా గత ప్రభుత్వం రైతులను మోసం చేస్తే రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి తమ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. లోటు బడ్జెట్ అయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుండగా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. యాసంగిలో సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏడు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడతామని రైతులు దళారులకు కాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధ్యానం విక్రయించాలని సూచించారు. తను చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నాలుగు కోట్ల రైతు రుణాలు అందించామన్నారు. సహకార సంఘంలో ఎరువుల కొరత రైతులకు కావలసిన ఎరువులను పంపిణీ చేశామన్నారు. ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి , మాజీ ఎంపిటిసి బుషీపాక చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు ననుబొతు సమ్మయ్య, అంబటి సమ్మయ్య, ఓర్సు నవీన్, కాటి నవీన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి సత్వర న్యాయం చేయాలి

*బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త:*



జగిత్యాల జిల్లాలో దళిత ఆశా కార్యకర్త మీద ఫిబ్రవరి 27వ తేదీన అత్యాచారానికి పాల్పడిన దుండగున్ని తక్షణం కఠినంగా శిక్షించాలని ,బాధితురాలికి సత్వర న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం సందర్భంగా మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు , గ్రామ పంచాయితీ సిబ్బంది కలిసి సిఐటియు ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో శివరాత్రి పండుగ డ్యూటీ చేసి ఇంటికి తిరిగి వెలుతున్న ఆశా వర్కర్ పై జరిగిన అత్యాచారం, దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆశా కార్యకర్త పై అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని వెంటనే ఎస్సీ, ఎస్టీ చట్టంలోని సెక్షన్స్ ప్రకారం కఠినంగా శిక్షించాలని, బాధిత ఆశా వర్కర్ కు చట్ట ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలని,ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జగిత్యాలలో జరిగిన సంఘటన అత్యంత బాధాకరమని సిగ్గుచేటనిఅన్నారు.. కాబట్టి మహిళల రాత్రి షిఫ్ట్ లను రద్దు చేయాలని, రోజుకు ఎనమిది గంటల పనిదినాన్ని అమలు చేయాలన్నారు. ముఖ్యంగా అశాలు గర్భిణీ స్త్రీల ప్రసవం కోసం అర్ధరాత్రుల్లో సైతం పేషంటుతో దవాఖానాకు వెల్లేలా నిబంధనలు పెట్టారని ఈ నిబంధన సవరించి ఆశాల చేత రాత్రిపూట పని చేపించే అదనపు పనులు చేపించే విధానాన్ని ప్రభుత్వం రద్దుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, సిఐటియు జిల్లా కమిటి సభ్యురాలు పొట్ట యాదమ్మ ,సిఐటియు నాయకులు మంద కిరణ్ ఆశా యూనియన్ నాయకులు ఉడుత భవాని , అనురాధ , లావణ్య స్వప్న , పొట్ట నరసమ్మ ,పొట్టమైసమ్మ, లింగమ్మ ,సుగుణ, తదితరులు పాల్గొన్నారు

## ప్రయాణికుల ప్రాంగణం ఏర్పాటు చేయాలి

*బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త:*



బీనగర్ నుండి హైదరాబాద్ వెళ్లే బస్సులు నిలిపే బస్ స్టాప్ ప్రాంగణం ఇటీవల టోల్ ప్లాజా యాజమాన్యం తొలగించారని దీంతో బీబీనగర్ నుండి హైదరాబాద్ కి వెళ్లే ప్రయానికు, స్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు, ఉద్యోగస్థులు ఎండ తీవ్రత వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే స్థిర ప్రాంగణం నిర్మించే వరకు ప్రత్యామ్నాయ బస్ స్టాప్ ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టోల్ ప్లాజా జిఎం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోల్ ప్లాజా నుండి వరకు సర్వీస్ రోడ్డు ఇరువైపులా నాటిన చెట్లు విపరీతంగా పెరగటం వలన వాహన దారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని అన్నారు. టోల్ ప్లాజా నుండి ఎయిమ్స్ వరకు ఇరువైపులా సర్వీస్ రోడ్డుపై వీధి దీపాలు ఏర్పాటు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ సతయ్య గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ అక్బర్, నారగోని మహేష్ గౌడ్,రొడ్డ శ్రీనివాస్, నర్సింహ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పాలంచి శ్రీకాంత్,పంజాల సదానంద్ గౌడ్, ఒగ్గు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు బకాయి పడ్డ బిల్లులను చెల్లించాలి

*ఆత్మకూరు(ఎం) మార్చి 8 ప్రభాతవార్త:*



మండలంలోని కూరెళ్ళ పాల కేంద్రంలో మదర్ డైరీ, విజయ డైరీల పాల ఉత్పత్తిదారుల కేంద్రాలలో పాలు పోస్తున్న పాడి రైతులకు బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి మారుపాక యాదయ్య అన్నారు. శనివారం మండలంలోని కూరెళ్ళ పాల ఉత్పత్తిదారుల కేంద్రం వద్ద ధర్నా ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయి బిల్లులను సాధించేవరకు ఆందోళన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పాడి రైతులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల బిక్షం, తుమ్మలగూడెం యాదయ్య, మల్లయ్య, శ్రీనివాస్, శంకరయ్య, కుమార్, నరేష్, షకీల్, పరశురాములు, ఐలమ్మ, సోమక్క, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

*ఆత్మకూరు(ఎం) మార్చి 8 ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పాఠశాలల్లో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో విద్యార్థినిలు, మహిళలు అన్ని రంగాలలో ముందున్నామంటూ ప్రదర్శించిన ప్లేకార్డులు, వేషాదరణ ఎంతగానో ఆకర్షించింది. అదే విధంగా ఉపాధి హామీ కూలీలు మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పని ప్రదేశంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.






## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*మోత్కూర్ మార్చి 8 ప్రభాతవార్త*



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణ బిజెపి పార్టీఆధ్వర్యంలో మహిళా రేషన్ డీలర్లను శాలువాతో సన్మానించారు అనంతరం స్వీట్లు పంచి పట్టణ బిజెపి అధ్యక్షులు చాడ మంజుల సీనియర్ బిజెపి నాయకులు కొనతం నాగార్జున రెడ్డి కురాకుల వెంకన్న మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా సమాజంలో కీలక పాత్రను పోషించడానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు బిజెపి పార్టీ చేపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ పోచం సోమయ్య మహిళా మోర్చానాయకులు ఏషాబోయిరమణ వనం రేణుక పట్టణ నాయకులు జిలకర దశరథ కందుకూరు ప్రకాష్ పుల్కం శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

*మోత్కూర్ మార్చి 8 ప్రభాతవార్త*



సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలను నేరాలను నియంత్రించవచ్చునని మోత్కూర్ ఎస్సై డి నాగరాజు అన్నారు శనివారం శ్రీ ఆంజనేయ సీతారామ స్వామి ఆలయంలో దాత ఎన్నారై రాపోలు సుదర్శన్ ఆర్థిక సహాయంతో ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను స్థానిక ఎస్సై నాగరాజు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి దాత తల్లి రాపోలు సుగుణమ్మల చేతి మీద ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పారునంది సూరిబాబు శర్మ . ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు రాపోలు పరందాములు, శోభారాణి, ఆలయ కమిటీ ప్రతినిధులు దంతురి కృష్ణ, పల్లెర్ల వెంకన్న, మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు,అనంతుల అశోక్, మెంట నగేష్,బుంగపట్ల సుదర్శన్, శివ కుమార్ లు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్ర ఆవిష్కరణ

*మోత్కూర్ మార్చి 8 ప్రభాతవార్త*



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల కరపత్రను శనివారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు 13 తేదీన గురువారం రాత్రి తెల్లవారుజామున శ్రీ స్వామివారి కళ్యాణం శనివారం రోజున గరుడసేవ ఆదివారం రాత్రి హరికథ సోమవారం రథోత్సవం మంగళవారం హోలీ కార్యక్రమం బుధవారం తెల్లవారుజామున అగ్నిగుండాలు గురువారం రోజున భజనలు శుక్రవారం రోజున ధోత్సవం కార్యక్రమాలు నిర్వహించబడునని దేవస్థాన కమిటీ చైర్మన్ గుండగుండ రామచంద్ర గౌడ్ తెలిపారు

## రామలింగేశ్వరస్వామి దేవాలయ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**చండూరు,8మార్చి,ప్రభాతవార్త:**



చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ప్రసిద్ధమైన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆలయ కమిటీ చైర్మన్‌గా గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి,డైరెక్టర్లుగా బోయపల్లి రాములగౌడ్,కురుపాటి వెంకట మ్మ,జిల్లా నరసింహ,ఎక్స్ అభిషియో మెంబర్ కారువంగా నర సింహశర్మలు ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు రామలింగేశ్వరస్వామి ఆశిస్సులు ఎల్లవేళలా ఉండ ి,ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.చైర్మన్ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,మండల కాంగ్రెస్ నాయకులకు ,తుమ్మలపల్లి మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి,పరిశీలకులరాలు బి.సుమతి,మాజీ చైర్మన్‌లు గజ్జల శ్రీనివాస్‌రెడ్డి,కృష్ణారెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కురుపాటి శేఖర్,మదిగ జెఏసి మండల అధ్యక్షుడు కొరపాటి సుదర్శన్,అనిల్,ఆలయ అర్చకులు ,గ్రామ పెద్దలు,మాజీ సర్పంచులు,మాజీ డైరెక్టర్లు,మాజీ వర్డు సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## యరుగండ్లపల్లికి 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

**మర్రిగూడ,8మార్చి,ప్రభాతవార్త:**



మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మర్రిగూడ మండలం,యరుగండ్లపల్లి గ్రామానికి 25 కెవి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు అయ్యింది. ట్రాన్స్ ఫార్మర్‌ను గ్రామంలోని ముత్యాలమ్మ కాలనీలో శనివారం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ కాకులవరం అశోక్‌రెడ్డి,మాల్ మార్కెట్ కమిటి డైరెక్టర్ జమ్ముల వెంకటేష్,మాజీ ఎంపిటిసి అందుగుల ముత్యాలు,మాజీ ఉపసర్పంచ్ వనపర్తి యాదయ్య, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కూరంపల్లి జంగయ్య,సిలువేరు యాదయ్య, మామిడి అంజయ్య,గ్యార వెంకటేష్,అందుగుల అంజయ్య, పల్లెటి యాదయ్య,ముక్కం రాములు, కురంపల్లి మారయ్య,కురంపల్లి శ్రీనివాస్,అవంచాల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## మట్టికట్టతో ఆర్ అండ్ బి రహదారి ఆక్రమణ

**మునుగోడు,8మార్చి,ప్రభాతవార్త:**



చౌటుప్పల్ ఆర్ అండ్ బి రహదారి మట్టికట్టతో ఆక్రమణకు గురైన సంఘటన మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామ శివారులో చోటు చేసుకుంది.రోడ్ల వెంబడి గత ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి హరితాహారంలో భాగంగా చెట్లను నాటిన సంగతి తెలిసిందే... అట్టి చెట్లను గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేసినప్పటికీ సంబందిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత వారం రోజుల క్రితం బచ్చన్నకుంట వద్ద మట్టికట్టతో ఏర్పాటుతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాహనదారులు ఆరోపించారు.దీనిపై ఆర్ అండ్ బి అధికారి ,పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించడంలేదని గ్రామస్తులు తెలిపారు.మట్టికట్ట ఏర్పాటు చేసినచోట రోడ్డు కుచించుకుపోవడంతోపాటు మూలమలుపు ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు భయాంధోళన చెందుతున్నారు.పంచాయతీ కార్యదర్శి ,ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి మట్టికట్టను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మునుగోడు,8మార్చి,ప్రభాతవార్త:**



సమాజంలో మహిళల సేవలు అభినందనీయమని యువజన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాళ్లకు శాలువాలతో ఘన సన్మానం చేసి,విద్యార్థినిలతో కేక్ కట్ చేయించారు.అనంతరం విద్యార్థినిలకు రానున్న పదవ తరగతి పరీక్షలు విజయవంతంగా రాయడానికి పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు,పంపిణి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పాఠశాలల్లోని పలు సమస్యలను ముఖ్యంగా ప్రహరీగోడ,సోలార్ వాటర్ హీటర్ సమస్యల గురించి మేకల ప్రమోద్‌రెడ్డికి తెలియజేయగా,వెంటనే ఆయన స్పందించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కాంర చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బనబోయిన రావ ఎకృష్ణ,నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జాల మణికంఠ,వల్కి దిలీప్ ,మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోయపర్తి ప్రసాద్,నాయకులు ఆం జనేయులు,మునుగోటి సాయి,దుబ్బ ప్రభాకర్, రాజు మహేష్,పలువులు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**కొండమల్లేపల్లి,8మార్చి,ప్రభాతవార్త:**

ప్రజలు ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం లేకుండా చూసుకోవాలని పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ జబ్బార్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని పెండ్లిపాకల గ్రామపంచాయతీ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డా.అబ్దుల్ జబ్బార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు.ఈ క్యాంపుకు ప్రజలనుండి భారీ స్పందన వచ్చింది.హెల్త్ క్యాంపుకు వచ్చిన రోగులకు హిమోగ్లోబిన్,హెచ్‌బి తగ్గినవారికి ఉచితంగా మందులను అందించి, ఆరోగ్య చిట్కాలు తెలిపారు.బిపి ,షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల ఉచిత మందులు గ్రామ పల్లె దవాఖానాలో తీసుకోవాలని తెలిపారు.ఎంతో ఓపికతో



చక్కటి భావంతో బలహీనవర్గాల ఆరోగ్య అభ్యున్నతికోసం నిరంతరం శ్రమించే వ్యక్తి,ప్రజల ఆరోగ్య సమ్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్లి ఎటువంటి ఆపత్కాల సమయంలోనైనా ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తూ ,ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ జబ్బార్ సేవలకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.హెల్త్ క్యాంపులో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధన్‌సింగ్,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కొండమల్లేపల్లి,8మార్చి,ప్రభాతవార్త:**




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్‌కెఎస్ స్కూల్ ప్రిన్సిపాల్,యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలు యేకుల అనిత కుమారి ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో వివిద రంగాలలో పని చేస్తున్న మహిళలు,సిబ్బంది పాల్గొన్నారు.ఈ వేడుకల్లో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,ఇల్లు మొదలుకొని ఉద్యోగ,వ్యాపార,రాజకీయ తదితర రంగాలలో కష్టపడి పని చేస్తున్నారని,వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని అన్నారు.అదేవిదంగా సమాజంలోని మహిళలు రాజ్యాంగం ద్వారా వారికి కలిగిన హక్కులను తెలుసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు సమాజానికి తమవతు సహకారాన్ని అందిస్తున్నారని ,మగవారితో సమానంగా రాణిస్తూ ముందుకు వెళుతున్నారని, అలాంటి మహిళలను కుటుంబ సభ్యులు ప్రోత్సహించి తోడ్పాటు అందించాలని,వారి అభివృద్ధికి సహకరించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలను గుర్తించి అన్ని రంగాలలో వారికి అవకాశాలను కల్పించాలని నిర్ణయించిందని,వాటిని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార య క్రమంలో ఝాన్సీ రాణి,డిస్టిక్ కోఆపరేటివ్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రస న్నజ్యోతి, పంచాయతీ సెక్రటరీ రేణుక కళ్యాణి ,పుష్ప ,గీత, కాంతమ్మ, ఉపాధ్యాయురాల్లు కౌసల్య, బ్లెసి,నాగలక్ష్మి, మేరీ ,షైనాజ్, లావణ్య, చిన్ని, సిబ్బంది రెప ానా ,శిల్ప,నాగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీలో మహిళా దినోత్సవం

**కొండమల్లేపల్లి,8మార్చి,ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర బి.ఎడ్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో మహిళా లెక్చరర్లకు ,స్టాఫ్‌కు శుభాకాంక్షలు తెలిపి ,వారిచేత కేక్ కట్ చేయించారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని,దానికి ప్రస్తుతం సమాజంలో రాణిస్తున్న మహిళలే ఆదర్శమన్నారు.ప్రస్తుత సమయంలో మహిళా శక్తి భారతదేశ నిర్మాణానికి తోడ్పాటు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాషా,క్రాంతి,సబితా,జమాల్‌బీ,రజిత, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పురోగమనంతోనే దేశాభివృద్ధి సంపూర్ణం

**మహిళల అపూర్వ విజయాలు నారీశక్తికి నిదర్శనం**
**నకిరేకల్ లో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న**
**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 8** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో, శకుంతల పంక్షన్ హాలో ఏర్పాటు చేసిన వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలు అన్నిరంగాల్లో పురోగమించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణం అవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళందరికీ శుభాకాంక్షలు తెలిపారు.విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నారని కొనియాడారు. మహిళాశక్తిని చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంచుతూ, స్త్రీ జనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని అన్నారు.. జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివా హం గొప్ప పథకాలను . మహిళల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్లు, మహిళా సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు...




## భవ్య శ్రీ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం

నకిరేకల్ ప్రభాతవార్త మార్చి8 :



నకిరేకల్ పట్టణ కేంద్రం లోని డాక్టర్స్ కాలనీ భవ్య శ్రీ తల్లి పిల్లల హాస్పిటల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ శ్రీ భవ్య,డాక్టర్ రమేష్ చిల్డ్రన్ స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా ఈనెల 27న ఉచిత సంతాన సాఫల్య కేంద్రాన్ని డాక్టర్ నాంపల్లి శ్రీనివాస్ భవనంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 250మంది ఉచిత వైద్య సేవలు అందుకున్నట్టు డాక్టర్ భవ్య శ్రీ తెలిపారు

## గాయపడిన గీత కార్మికుడికి కానా ట్రస్టు ఆర్థిక చేయూత



**చిట్యాల రూరల్, మార్చ్ ౦8, ప్రభాతవార్త :**చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొమ్మగోని శంకరయ్య గౌడ్ కల్లుగీస్తుండగా ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి జారి కిందపడి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆగ్రామానికి చెందిన ట్రస్టు సభ్యుడు నాతి స్వామి గౌడ్, పోలగోని విజయ్ గౌడ్ ద్వారా విషయాన్ని తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (కానా) ట్రస్ట్ ప్రతినిధులు పంపించిన రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని కానా ప్రతి నిధులు నాతి కాటమయ్య, నాతి స్వామి, అంతటి స్వామి, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగుళ్ల అచ్చాలు, జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, మండల అధ్యక్షుడు మామిడి హనుమంతు, గౌడసంఘం అధ్యక్షులు నాతి వెంకట్రామయ్యలు శనివారం బాధితుడి నివాసానికి వెళ్లి అందజేశారు. శంకరయ్యను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కానా ట్రస్టు ప్రతి నిధులకు కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అంతటి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంతటి సత్తయ్య, అంతటి నరేష్, లోడే మహేష్, కొంపెల్లి అభి, అంతటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశమంత అనంతమైన ప్రేమమూర్తి మహిళ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 8

ఆకాశంలో సగం, భూదేవిలో సగం కాదు ఆకాశమంత అనంతమైన ప్రేమమూర్తి, భూదేవిలా ఓర్పు నేర్పు కలిగి అన్నీ తానై జీవులను సృష్టించి వారి అవసరాలను తీర్చే ధీర వనిత మహిళ, మహిళలు లేని సమాజం ఊహించలేనిదని అన్నారు నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఉన్న మహిళా సిబ్బందిని ఆయన ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మహిళలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.న



## అసమానతలు లేని సమాజానికి మహిళలు ఉద్యమించాలి

**సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు**
**పారిశుధ్య మహిళా కార్మికులకు ఘన సన్మానం**



**చిట్యాల రూరల్, మార్చ్ ౦8, ప్రభాతవార్త :** స్త్రీ, పురుష సమానత్వం, దోపిడీ, అసమానతలు లేని సమాజం కోసం మహిళలు ఉద్యమించాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య మహిళా కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మత గ్రంథాల ద్వారా స్త్రీలను బానిసలుగా చేసి ఇంటికే పరిమితం చేశారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళా హక్కుల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయకార్యదర్శి కేతరాజు అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు సీమ అంజయ్య, గ్రామశాఖ కార్యవర్గ సభ్యులు రత్నం లింగస్వామి, పానుగుల్ల శివ, జిల్లా లింగస్వామి గోపగోని శేఖర్, సీమ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 8



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా గ్రామ సభ నిర్వహించి అంగన్ వాడీ, ఆశా వర్కర్లతో కలిసి వేడుకలు నిర్వహించారు మహిళలందరూ కలిసి కేక్ కట్ చేసి శుబాకాంక్షలు తెలుపుకున్నారు.సమాజంలో మహిళల ప్రధాన్యత, వారి హక్కులు, భద్రత వంటి అంశాలపై చర్చించారు.కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న యాదవ్ గారు,గ్రామపంచాయితీ కార్యదర్శి సుభాన్,మండల వైద్యాధికారి, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## చెరువును నింపడానికి కదిలి రావాలి

నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 8

కొన్ని దశాబ్దాలుగా చెరువులో నీళ్ళు లేక వ్యవసాయానికి సాయం అందక వెనుబడిఉన్న మాధవ యడవెల్లి గ్రామ చెరువును నింపుకోడానికి గ్రామ రైతులు, మత్స్యకారులు,రైతునాయకులు, కూలీలు అందరు కలిసి రావాలని ఆ గ్రామ నాయకులు పిలుపునిచ్చారు.బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్న చెరువులను నింపుతూ ప్రవహిస్తున్న నీళ్ళను గ్రామ చెరువుకు తరలించడానికి గోపలాయిపల్లికి ఉదయం 7 గంటలకల్లా చేరుకుని గ్రామ చెరువును నింపడానికి అందరం కలిసి కట్టుగా పనిచేయాలని గ్రామస్థులు పిలుపునిచ్చారు.

## విద్యార్థులే... గురువులైన వేళ

చిట్యాల రూరల్, మార్చ్ ప్రభాతవార్త :



విద్యార్థులే.. గురువులుగా మారి తోటి వారికి బోధన జరిపే స్వయంపాలన దినోత్సవంను చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని వికాస్ హైస్కూల్ లో శుక్రవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ గరిషె వెంకటేశం ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు ఒక్కరోజు ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వేషధారణలు వేసుకొని తమ పాత్రలకు అనుగుణంగా తమ విధులను అద్భుతంగా నిర్వర్తించి అల రించారు. పలువురు విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలను చక్కగా బోధించి తమలోని ప్రతిభను కనబర్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ప్రిన్సిపాల్ వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. పలువురు విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా తమతమ అను భవాలను పంచుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నహాస్,నామ శ్రీనివాస్, చెరుకుపల్లి దామోదర్, నక్కెర్తి అలివేలు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట డివిజన్ ఏర్పాటు చేయండి

## కొత్త రైల్వే లైన్లను మంజూరీ చేయలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 8..*

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వరంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య... కాజీపేట డివిజన్ వరంగల్ అభివృద్ధికి బాసటగా ఉంటుందని వివరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజాప్రతినిధుల బృందం... పెండింగ్ రైల్వే లైన్లను పూర్తి చేయడంతో పాటు పూర్తి రైల్వే నిధులతో కొత్త లైన్లు మంజూరీ చేయాలని వినతి.. ఆర్వోబీ, ఆర్యూబీ లను నిర్మించి రైల్వే క్రాసింగ్ ల వద్ద ప్రమాదాలకు చెక్ పెట్టాలని కోరిన మంత్రులు.. కాంగ్రెస్ ప్రభుత్వ విజయం మామునూర్ ఎయిర్ పోర్టు మంజూరు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నమని తెలిపిన మంత్రులు. .. మంత్రుల అభ్యర్ధనలను కులంకుషంగా పరిశీలించి, చర్చించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్.. మంత్రుల అభ్యర్ధనకు సానుకూలతవ్యక్తం చేసిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్... కేంద్రమంత్రి సానుకూల స్పందనపై సంతోషంవ్యక్తం చేసిన మంత్రులు, ఎంపీలు తెలంగాణలో కొత్త రైల్వే లైన్ల మంజూరు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు పై రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క) భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య లు, శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టులో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి విన్న వించారు. అనంతరం, మీడియాతో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని మా మంత్రులు, ఎంపీల బృందం కలిసినట్లు వివరించారు. రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్లను మంజూరు చేయడంతో పాటు, వాటిని పూర్తిగా రైల్వే నిధులతో నిర్మించేలా సహకరించాలని, కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం కాజీపేటలో కొనసాగుతున్న రైల్వే మ్యాన్ ఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను వేగవంతం చేసి ప్రారంభించేలా చూడగలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమైన కాజీపేట రైల్వే డివిజన్ తెలంగాణ రెండో అతిపెద్ద నగరం వరంగల్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని, ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా.. సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు చేసింది. దీంతో దక్షిణ మధ్య రైల్వే క్రింద సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ వంటి 3 జోన్లు మాత్రమే ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులకు, గూడ్స్ కి సమర్ధవంతమైన రైల్వే నెట్ వర్క్ ఆపరేషన్స్, మెయింటెనెన్స్ ను చేసేందుకు కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని, అత్యధిక ప్రయాణీకుల ట్రాఫిక్‌తో పాటు, సరుకు రవాణా చేస్తున్న కాజీపేట ను డివిజన్‌గా చేస్తే.. గుంటూరు మరియు హైదరాబాద్ డివిజన్‌ల కంటే ఎక్కువ ఆదాయం ఆర్జిస్తుందని లేఖలో వివరించినట్లు ఆయన తెలిపారు. అంతేకాదు, వరంగల్ చుట్టూ నిర్మిస్తున్న రింగ్ రోడ్డు నిర్మాణం చుట్టు రింగ్ రైల్ ను నిర్మిస్తామని స్వయంగా వారే సానుకూలతవ్యక్తం చేయడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతేకాదు, వికారాబాద్‌కృష్ణ లైన్.. దక్షిణ తెలంగాణలో వెనకబడిన పరిగి, కొడంగల్, టేకల్ కోడే, నారాయణ్‌పేట మరియు మక్తల్ వంటి పట్టణాలను కలుపుతుందని, తాండూరు పట్టణం చుట్టూ ఉన్న సిమెంట్ పరిశ్రమలతో పాటు.. భవిష్యత్తులో రాబోయే పరిశ్రమలకు కూడా అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని, ఆర్థికంగా ఇబ్బంది లేని ఈ రైల్వే లైన్ ను నిర్మిస్తే సరుకు రవాణా మార్గంగా ఉపయోగకరంగా ఉండబోతున్నందున.. దీన్ని ప్రధానమంత్రి గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ లో పరిగణంలోకి తీసుకొని నిర్మిస్తే రైల్వే శాఖకు మరియు తెలంగాణ ప్రజలకు అనేక ప్రయోజనాలను కలిగిస్తుందని లేఖలో వివ రించినట్లు తెలిపారు.

గద్వాల్ - డోర్నకల్ రైల్వే లైన్ ఫైనల్ లొకేషన్ సర్వేపై స్థానికుల అభిప్రాయాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన చిన్న, సన్నకారు రైతులు నివసించే కూసుమంచి మీదుగా వెళ్తున్న ఈ గద్వాల్ - డోర్నకల్ రైల్వే లైన్ ఫైనల్ లొకేషన్ సర్వే పై ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని.. ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ అత్యధిక జనాభా కలిగిన స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఆరగిదీతి) క్రింద నోటిఫై చేయబడిన పట్టణ ప్రాంతం నుంచి వెళ్తుందని, ఇదే రైల్వే లైన్ ప్రాంతంలో భారతదేశంలోని అతిపెద్ద బుద్ధ స్థూపం, సైబీరియన్ పక్షులు వలస వచ్చే ఆవాస ప్రాంతాలు మరియు పాలేరు రిజర్వాయర్ ను పునరుద్ధరిస్తున్న ప్రాంతంకూడా ఉందని, ఇక్కడ భూసేకరణకు ఎకరాకు రూ. 1 కోటి నుంచి 4 కోట్ల వరకు రైతులకు చెల్లించాల్సిన రావడం ప్రాజెక్టుకు ఆర్థిక భారంగా మారుతుందనే విషయాన్ని వారికి వివరిస్తూ.. ఈ రైల్వే లైన్ ను వయా కూసుమంచి నుంచి కాకుండా ప్రత్యామ్నయ మార్గం డోర్నకల్ నుంచి గద్వాల్ వరకు వయా వెన్నారం, మన్నెగూడెం, అభిపాలెం, మరిపెడ మరియు మోతే ద్వారా వెళ్లేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సెమి అర్బన్ బెల్ట్ ను ఏర్పాటు చేయడానికి హైదరాబాద్ నగరం చుట్టూ 370 కి.మీ పొడవైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆఆఆ) నిర్మాణాన్ని చేపడుతోందని.. ఈ రీజినల్ రింగ్ రోడ్డు చుట్టు రీజినల్ రింగ్ రైల్ ను నిర్మిస్తే.. రాష్ట్రంలో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల మధ్య సామాజిక అనుసంధానం, ఆర్థిక తోడ్పాటును కలిగిస్తుంది. భారీ ఉపాధి అవకాశాలను కల్పించే ఈ ప్రాజెక్ట్ వలన గ్రామీణ పేదరికం తగ్గుతుంది మరియు పారిశ్రామిక వృద్ధికి మార్గం సుగమం అవుతుందనే విషయాన్ని వారికి తెలిపినట్లు ఆయన తెలిపారు.

వీటితో పాటు, కల్వకుర్తి నుండి మాచర్ల 120 కి.మీ, డోర్నకల్ నుండి మిర్యాలగూడ 97 కి.మీ , మెదక్ వద్ద నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ డ్రైపోర్ట్ నుంచి



ఆంధ్రప్రదేశ్ లోని బందర్ పోర్టు వరకు 461 కి.మీ (సుమారు), పాండురంగాపురం నుంచి భద్రాచలం 16 కి.మీ వంటి కొత్త రైల్వే లైన్లకు మంజూరీలు ఇచ్చి రైల్వే నిధులతో నిర్మించాలని కోరారు. ఈ కొత్త రైల్వే లైన్లు మంజూరు వల్ల రాష్ట్రంలోని వెనుకబడిన మరియు మారుమూల ప్రాంతాలలో నివసించే ప్రజల సామాజిక ఆర్థిక అభివృద్ధి మరియు పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి వివరించారు.

ఉమ్మడి నల్గొండ, జిల్లాలో పలు రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని.. ఈ ప్రమాదాలను నివారించేందుకు రైల్వే శాఖ ఆధ్వర్యంలో పూర్తి రైల్వే నిధులతో ఆర్‌ఓబిలను మంజూరు చేయాలని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి అభ్యర్ధన లేఖను అందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. రైళ్ల రాకపోకల సమయంలో గేట్లు మూసివేయడం వల్ల ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో పాటు, ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలు పోతున్నాయని విషయాన్ని వివరించినట్లు మంత్రి తెలిపారు. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు.. ఇప్పటికే ఉన్న లెవెల్ క్రాసింగ్‌ల స్థానంలో రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ఆవీతీలు) నిర్మించాలని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి విన్నవించారు. వాటి వివరాలు. . నల్గొండ జిల్లాలో రాయనగూడెం తిప్పర్తి సెక్షన్ లో.. ముకుందాపురం, తిప్పర్తి లోని కి.మీ 1/04, రైల్వే కి.మీ 92/1112 వద్ద లిది నం. 56. . నల్గొండ జిల్లాలో నల్గొండ రాయనగూడెం విభాగంలోని పెద్దబండ నుండి వితిలీ రోడ్డు వయా నీది। గోడౌన్ల లోని కి.మీ 0/26, కి.మీ 77/1617 వద్ద లిది నం. 45.. నల్గొండ జిల్లాలో.. పగిడిపల్లి నడికుడే సెక్షన్ లోని నార్కట్‌పల్లి మునుగోడు రోడ్డులోని కి.మీ 1/02 వద్ద రైల్వే కి.మీ 56/45 వద్ద లిది నం. 32. . నల్గొండ జిల్లాలో సికింద్రాబాద్ నుండి కాజీపేట సెక్షన్ లోని రైల్వే కి.మీ 133/56 వద్ద దామెర్ల వీర్లపాలెం రోడ్డులోని రోడ్డు కి.మీ 0/46 వద్ద లిది నం. 86. . త్రిపురారం కుక్కడం రోడ్డులోని రోడ్డు కి.మీ 10/46 వద్ద పగిడిపల్లి నుండి నడికుడి విభాగంలోని రైల్వే కి.మీ 105/1011 వద్ద లిది నం. 64 (వయా పెద్దదేవులపల్లి). . యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ నగరం రోడ్డులో 16/8 వద్ద తీతీ నగర్ గుంటూరు విభాగంలోని లిది నం. 16. . యాదాద్రి భువనగిరి జిల్లాలోని సికింద్రాబాద్ కాజీపేట విభాగంలోని లిది నం. 30, పగిడిపల్లి భువనగిరి రోడ్డులోని రోడ్డు కి.మీ 7/550 వద్ద. . యాదాద్రి భువనగిరి జిల్లాలోని సికింద్రాబాద్ కాజీపేట విభాగంలోని లిది నం. 31, ముత్తిరెడ్డి గూడెంలోని భువనగిరి రాయగిరి రోడ్డులోని రోడ్డు కి.మీ 0/02 వద్ద. . జనగాం జిల్లాలోని పెంబర్తిలో సికింద్రాబాద్ కాజీపేట సెక్షన్ లో లిది నం. 40 వద్ద.. పెంబర్తి కొన్నే రోడ్డులోని రోడ్డు కి.మీ 0/810 వద్ద. . యాదాద్రి భువనగిరి జిల్లాలో సికింద్రాబాద్ కాజీపేట సెక్షన్ లోని లిది నం. 38 వద్ద పాత బ్వీ హనుమకొండ రోడ్డులోని అలేరి పెంబర్తి రోడ్డులోని రోడ్డు కి.మీ 71/2 4 వద్ద . . యాదాద్రి భువనగిరి జిల్లాలో బిబినగర్ గుంటూరు సెక్షన్ లోని చౌటుప్పల్ నుండి నగరం వరకు వలిగొండ రామన్నపేట రోడ్డులోని రోడ్డు కి.మీ 16/8 నుండి 17/0 వద్ద లిది నం. 16. . నల్గొండ జిల్లాలో రామన్నపేట చిట్యాల సెక్షన్ లోని, కి.మీ 0/46 వద్ద చిట్యాల మునిసిపాలిటీ కాటన్ రైస్ ఇండస్ట్రీస్ రోడ్ లో చిట్యాల మండలం హెడ్ క్వార్టర్స్ మునుగోడు మండలం హెడ్ క్వార్టర్స్ లో లిది నం. 26 వద్ద.. నల్గొండ జిల్లాలో రామన్నపేట చిట్యాల సెక్షన్ లోని.. నార్కట్‌పల్లి మునుగోడు రోడ్డులోని కి.మీ 1/02 వద్ద పగిడిపల్లి నడికుడే విభాగంలోని రోడ్డు కి.మీ 56/45 లిది నం. 32 వద్ద. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రులు, ఎంపీలంతా కలిసి ఇచ్చిన రైల్వే నూతన లైన్లు, కాజీపేట కొత్త డివిజన్ ఏర్పాటు, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు వేగవంతం చేయడంపై కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలత వ్యక్తం చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాకు తెలిపారు. అతి త్వరలోనే ఈ ప్రాజెక్టులన్ని పట్టాలెక్కుతాయనే ఆశాభావంతో ఉన్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఎన్నికలు లేవని, బీజేపీ ఎంపీలు, కేంద్రమంత్రులంతా రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాల్లో ఒక్క అడుగుపడని మామునూర్ ఎయిర్ పోర్టు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే ఎలా సాధ్యం అయ్యిందని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మా ప్రజాప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 8*

మండలంలోని నైబాయి గ్రామంలో కొలువైఉన్న శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం తృతీయ వార్షికోత్సవాలు ఆలయ అర్చకులు గుండెపూడి జానకిరామ శర్మ ఆధ్వర్యంలో పత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. శనివారం ఉత్సవాలలో భాగంగా వేకువఝామునుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. నిత్యకైంకర్యాల అనంతరం గణపతి పూజ. నవగ్రహాలు, గాయత్రి మహా యజ్ఞం, పూర్ణాహుతి వివిధ పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగినవి. గ్రామస్తులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సోమ యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, పాశం గోపాల్ రెడ్డి ,పైళ్ళ నర్సిరెడ్డి, పైళ్ళ శ్రీనివాస్ రెడ్డి, కండకట్ల నర్సిరెడ్డి, పైళ్ళ శ్రీనివాస్ రెడ్డి, జక్కలి గోపాల్, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, యర్ర వెంకట్ రెడ్డి, సోమ వెంకట్ రెడ్డి, పైళ్ళ సతిరెడ్డి, పాశం సత్తిరెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గో పూజ, విశ్వక్సేన ఆరాధనతో ప్రారంభమైన శ్రీవేణుగోపాలస్వామి



మేళ్లచెరువు మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామ పంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం గోపూజ, విశ్వక్సేన ఆరాధనతో శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా ప్రారంభమయాయ్యయి. స్నపన కలశ హోమము, పుణ్యహావచనం,కంకణధారణ, అభిషేకములు, అఖండ దీపారాధాన, రక్షాబంధనం, వాస్తుపూజ, వాస్తుహవనము, అంకురారోపణ, అగ్ని ప్రతిష్టాపన, మంత్రపుష్పములు, సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, కిచ్చారెడ్డి మణి దంపతులు పీటలపైఆశీనులు కాగా వేద పండితులు ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమాల్లో జనరల్ మేనేజర్,ఆలయ కమిటి చైర్మన్ ఆవుల ఉమా సీతారాంరెడ్డి దంపతులు,డీజీఎం చెరుకువాడ పద్మ వెంకటేశ్వరరావు దంపతులు ,సెక్యూరిటీ డీజిఎం,ఆలయ సెక్రటరీ వెంకటేశ్వర్లు దంపతులు,వేద పండితులు జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,బొర్రా రాజగోపాలం,మారేపల్లి పవన్‌కుమారాచార్యులుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళ అభ్యున్నతితోనే సమాజ పురోగతి

## - మహిళ సంక్షేమం కోసం కృషి చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 8 ప్రభాతవార్త





మహిళ అభ్యున్నతితోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకొనిహుజూర్‌నగర్ న్యాయస్థానంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ నేడు స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. దేశంలో ఇంకా అక్కడక్కడ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళ న్యాయవాదులను ఆయన బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే ఎస్‌టియు టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించి మహిళ టీచర్లను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తూరు క్రాంతికుమార్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని టౌన్‌హాల్‌లో గల గ్రంధాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడుతున్న యువతులను వారు సన్మానించారు. అలాగే పట్టణంలోని గ్రీన్ ఉడ్ పాఠశాలలో స్త్రీ వైద్యనిపుణులు గంపల శిరీష,కరస్పాండెంట్ తుమ్మ సరిత మర్రెడ్డిలు మాట్లాడుతూ పురుషులతోపాటు స్త్రీలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని అన్నారు. అలాగే పాఠశాలలో ముగ్గుల పోటీ, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవి.కృష్ణారావు,రాజారెడ్డిలు పాల్గొన్నారు. పట్టణంలోని ఎండిఆర్ పాఠశాలలో మహిళ దినోత్సవం సందర్భంగా పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి,ఏవో నర్సిరెడ్డిలు మహిళ దినోత్సవ గొప్పతనాన్ని వివరించి మహిళ ఉపాధ్యాయులను సనా్మనించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,మహిళ న్యాయవాదులు శ్రీనివాసుల రేణుకాదేవి,సుంకరి ప్రదీప్తి,మంత్రిప్రగడ దీపిక,జుట్టుకొండ సంధ్య,సుశీల,సత్యవతి,కవిత,శిరీష,సాయిసరస్వతి,మహేశ్వరి,మాధవి,ఎస్టీయు ఉపాధ్యాయ సంఘనాయకులు అత్తి వెంకటేశ్వర్లు,కోటగిరి శివయ్య,కీతా శ్రీనివాసరావు,పిట్టల నాగేశ్వరరావు,నందిపాటి సైదులు,బూర వెంకటేశ్వర్లు,నాగిరెడ్డి అంకిరెడ్డి,వల్లపుదాసు మైసయ్య,తేరాల వెంకటేశ్వర్లు,సురగాని లింగయ్య,గోవిందయ్య,అంజయ్య,కాంగ్రెస్ నాయకులు గంజి శివ,ఎడవెల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమ అరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## -మిర్యాలగూడలో ఉచిత మెగా వైద్య శిబిరం

## -న్యూరాలజిస్ట్ డాక్టర్ లలిత పిడమర్తి

మిర్యాలగూడ, మార్చి 8 ప్రభాతవార్త

అధునిక సమాజంలో మారుతున్న జీవనశైలి అహారపు అలవాట్లను దృష్టిలో పెట్టుకొని అరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలనిరెనోవా సెంచరీ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ లలిత పిడమర్తి అన్నారు. అంతర్జాతీయమహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక వాసవీభవన్‌లో రెనోవా సెంచరీ హాస్పిటల్స్, రోటరీక్లబ్‌అఫ్ మిర్యాలగూడ సంయుక్తఅధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రోటరీక్లబ్ మిర్యాలగూడ నిర్వాహకులు రేపాల అంతయ్యతో కలిసి మాట్లాడుతూ వత్తిడి ఇతర కారణాల వల్ల మహిళలు ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటినిఅ దిగమించేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతో దోహదపడుతాయన్నారు. జనరల్ మెడిసిన్, క్యాన్సర్ న్యూరాలజీ, యూరాలజీ, గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన సుమారు 350మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.పి.పద్మాకర్, అశ్వినికుమార్‌మైనేని, ఖాజా అహ్మద్‌ఖాన్ ఇంతియాజ్, డాక్టర్ ప్రఫుల్‌కుమార్ మాండారి,రామా వాగ్మారే, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, కోశాధికారి సి.శ్రీనివాస్,రోటరీక్లబ్ కార్యదర్శి నరేందర్, దయాకర్, రాంమూర్తి, హరినాథ్, లవకుమార్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



# సోమవారం నుంచి ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

భువనగిరి మార్చి 8 ప్రభాతవార్త



వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణం గా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమే. ఈ నెల 10వ తేదిన ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

# రాజీ పరిష్కారం అప్పీలు లేని తీర్పు

## ప్రధాన న్యాయమూర్తి ఏ . జయరాజు

భువనగిరి, మార్చి 8 ప్రభాతవార్త :



జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని భువనగిరిలోని జిల్లా కోర్టు ప్రాంగణములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు ప్రారంభించారు. ఈ లోక్ అదాలత్ ను రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మెంబెర్ సెక్రటరి ఎస్.పంచాక్షరి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మెంబెర్ సెక్రటరి మాట్లాడుతూ లోక్ అదాలత్ లో రాజీ పరిష్కారం అప్పీలు లేని తీర్పని, దీనివలన సమాజంలో శాంతి , మానవ సంబంధాలు స్నేహ పూర్వకంగా ఉండి అభివృద్ధికి తోడ్పడుతుందని, సివిల్ కేసులో రాజీ పడితే కోర్టు రుసుము కూడా వాపసు పొందవచ్చునన్నా రు.మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వివాదల పరిష్కారానికి లోక్ అదాలత్ చట్టం ప్రజలకు మంచి ఉపయోగమన్నా రు.ఈ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 12 సివిల్ కేసులు, 2231 క్రిమినల్ కేసులు, 27 ప్రి లిటిగెషన్ కేసులు మొత్తంగా 2270 కేసులు, ఇచలాన 22591 కేసులు మొత్తంగా 24861 కేసులు పరిష్కరింపబడ్డాయి. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్యామసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు డి. సి. పి లక్ష్మి నారాయణ, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాధ్, ఎ. పి. పి. ఒ లు సౌజన్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు



నేరేడుచర్ల మార్చి 8 ప్రభాతవార్త

నేరేడుచర్ల లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు, హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆశ వర్కర్లకు సన్మానం చేశారు, అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానికంగా వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళకుఘనంగా సన్మానించమని మన జీవితంలో మహిళ ఎంతో ప్రాముఖ్యత ఉంది ఎంతోమంది దేవతలను పూజించే మన దేశంలో మహిళలను దేవతల కొలవాలని జనసేన పార్టీలో మహిళలకు ప్రత్యేకంగా వీర మహిళ విభాగాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టారని తెలిపారు,ఈ కార్యక్రమంలో సరికొప్పుల విజయలక్ష్మి , కొమ్మరాజు శ్రీను. తిగుళ్ల సాయిచరణ్. అంజి. లీల. యమున. నాగమణి. వర లక్ష్మి. రవళి. రమణ. దేవీ. శైలజ ఆశ వర్కర్లు . తులసి. సీత. సునీత. రజిత. మంజుల. పావని. రాజ్యం. యశోద. విజయనిర్మల. గురువమ్మ స్థానిక మహిళలు పాల్గొన్నారు

# పొట్టదశలో ఉండి,ఎండుతున్న పొలాలకు నీళ్ళివ్వండి

.మాడుగులపల్లి, మార్చి 08 ప్రభాత వార్త

పొట్ట దశకు వచ్చిన వరి పంట పొలాలు ఎండిపోతున్నాయి. దీంతో.. రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పానగల్ లోని ఉదయసముద్రం రిజర్వాయర్ కింద, డీ 40 కాల్వ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు నీరు ఇవ్వాలని సీపీఎం సీనియర్ నేత ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఇందుగుల పరిధిలో.. మలపరాజుగూడెం లో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. రైతులు ఎకరానికి 30 వేల రూపాయలు వరకూ ఖర్చు పెట్టి.. సాగు చేసి పొట్ట దశలో ఉన్న వరి పొలాలను చూసి రైతులు తీవ్రమైన మనస్థాపానికి గురవుతున్నారు. అదేవిధంగా.. తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నది. చివరి ఆయకట్టు వరకు నీరు అందించి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. (ఏఎమ్ఆర్ పి ) కాలువ ద్వారా వాటర్ రిలీజ్ పెంచాలని అధికారులకు విన్నవించారు. మాడుగులపల్లి మండల పరిధిలోని కొత్తగూడెం, గుర్రప్పగూడెం, ఇందుగుల, మలపరాజుగూడెం, శీత్య తండా తదితర గ్రామాలకు డీ40 కాలువ ద్వారా నీరందక పంట పొలాలన్నీ ఎండిపోయే దశలో ఉన్నయని.. ఈరోజు నుంచి రెండు విడుదలవారీగా నీరు అందించి పొట్ట దశకు వచ్చిన పంట పొలాలను ఎండిపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని, ఇరిగేషన్ అధికారులను కోరారు. ఇప్పటివరకు కొంతమేర విస్తీర్ణం ఎండిపోయినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో వరి పంట ఎండిపోయే ప్రమాదం ఉన్నది దాని దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే నీటిని



విడుదల చేసి రైతుల యొక్క బాధను అర్థం చేసుకొని చివరి ఆయకట్టు వరకు నిరందించి రైతులను ఆదుకోవాలని కోరారు పొలాలను చివరి దిశలో పెట్టుబడి బట్టి పశువులను మేపుకోవడానికి తప్పు పెట్టుబడి వెళ్లే పరిస్థితి లేదని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, ఇందుగుల మాజీ సర్పంచ్ నగరే కృష్ణయ్య, పుట్ట మధు, ఇనుకుల జానయ్య, ఎన్నికల సైదులు, కాటం వెంకన్న, సకినాల అంజయ్య కాటం భిక్షం, అంజయ్య, శీను, ఎల్లమ్మ కనకమ్మ, జాలకమ్మ, లక్ష్మణ్ ,వెంకటమ్మ వివిధ గ్రామాల రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం ప్రజాపోరు బాట

.మాడుగులపల్లి, మార్చి 08 ప్రభాత వార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరు బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు శనివారం నాడు స్థానిక సీపీఎం కార్యాలయంలో మండల కమిటీ సభ్యుడు బొమ్మకంటి అంజయ్య అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసే విధంగా మండల, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.సీపీఎం మండల కమిటీ సభ్యులు అందరూ గ్రామ శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సమస్యలతో పాటుగా స్థానిక సమస్యలను కూడా అధ్యయనం చేస్తూ వాటిని లిఖిత పూర్వకంగా రాసుకొని పై కమిటీలకు అందజేయాలన్నారు.వాటితో పాటు ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజా పోరు బాటలో వచ్చిన ప్రధానమైన సమస్యల పరిష్కారానికి మార్చి 28 న, జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆ ధర్నా లో ప్రజలు, రైతులు,కార్మికులు, యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా మార్చి 23 న, స్వాతంత్ర సమర యోధుడు షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున



కాగడాల ప్రదర్శన తో పాటుగా బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.అదేవిధంగా మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే,డా,, బి ఆర్ అంబేడ్కర్ ల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అన్నారు.కావున ప్రజా సమస్యలు మరియు స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజా పోరు బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి,పుల్లెంల శ్రీకర్,పతాని శ్రీను,జూకూరి నాగయ్య,నగిరె కృష్ణయ్య,బొంగర్ల వెంకటయ్య,తంగెళ్ళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

.మాడుగులపల్లి, మార్చి 08 ప్రభాత వార్త



తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ శ్రీను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాడుగులపల్లి లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు మ.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు యువతకు ఐదు అంశాలతో కూడిన యూత్ డిక్లరేషన్ ను అమలు చేస్తామని ప్రకటించి వచ్చిన తర్వాత అమలు చేయలేదన్నారు కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు కోసమే వాడుకోకుండా వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలిపారు.యువత నేడు అనేకమంది పెద్ద చదువులు చదువుకొని నిరుద్యోగులుగా మారి కూలీ పనులు చేసుకునే పరిస్థితి తెలంగాణలో ఉన్నది అన్నారు.యూత్ డిక్లరేషన్ అమలు చేస్తే నిరుద్యోగులకు చాలా ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయన్నారు.వారికి వెంటనే ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ నిరుద్యోగికి నిరుద్యోగ భృతి అమలు చేయాలన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉద్యోగుల వయోపరిమితిని పెంచకూడదన్నారు వారి పరిమితి పెట్టడం వల్ల నిరుద్యోగ సంఖ్య మరింత పెరుగుతుందన్నారు.వెంటనే ఆ జీవోను వెనక్కి తీసుకోవాలని కోరారు.ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు.నిరంతరం యువత సమస్యల పైన పోరాటం చేస్తున్న డివైఎఫ్ఐ లో యువతరం పెద్ద ఎత్తున చేరాలని పిలుపునిచారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్,మండల నాయకులు ఎలిజాల రమేష్,రవి,ప్రశాంత్,సతీష్,గురు స్వామి,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

.మాడుగులపల్లి, మార్చి 08 ప్రభాత వార్త

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఖిఖిఅంతర్జాతీయ మహిళా దినోత్సవంఖిఖి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళలందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలందరు అన్ని రంగాల్లో రాణించాలని మహిళల కోసం ప్రభుత్వం ఖిఖిఇందిరా మహిళా శక్తిఖిఖి కార్యక్రమం ద్వారా ఎన్నో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని, మహిళలందరు బ్యాంకులు, స్త్రీ నిధి ద్వారా ఋణాలు తీసుకుని మహిళ ఎంటర్ప్రెన్యుయర్స్ గా ఎదగాలని ఆకాక్షించారు. ప్రతి మహిళను తన కాళ్ళ మీద తాను, గౌరవంగా నిలబడేలా చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీసీ లు, పి నాగయ్య,టీ సైదులు, మండల మహిళా సమాఖ్య కోశాధికారి వి సుశీల ఈసీ మెంబర్ ఎస్ డీ జానీబేగం,విఓఏ లు పుష్పలత,రేణుక,యాదమ్మ,సై దమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు సామాజిక సమానత్వం సాధించాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

మహిళలు ఆర్థిక, సామాజిక సమానత్వసాధనలో కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం మండలంలోని బొర్రా యిపాలెం గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లింగ వివక్ష విడనాడి, మహిళలు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో అగ్ర భాగాన నిలిచే లా వారిని చైతన్య పరచాలనన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలతో పాటు విద్యారంగంలో అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. ఆ దిశలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్య స్థాపన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వంలో వారిని ప్రోత్సహించేందుకుపలు చర్యలు చేపట్టిందన్నారు. అంతకుముందు మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి సామూహిక వనభోజనాల అనంతరం మ్యూజికల్ చైర్ తదితర క్రీడ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులం దజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ గార్లపాటి వెంకట్ రెడ్డి, మాద ధ న లక్ష్మి, వసంత, బుసిరెడ్డి గోవిందమ్మ తదితరులు ఉన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో...... అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండలంలోని కామారెడ్డి గూడెంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటయోధులు దివంగత జొన్నలగడ్డ చల్మారెడ్డి సతీమణి జొన్నలగడ్డ శశిరేఖ మ్మ ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో మహిళలపై నిర్బంధాన్ని ఛేదించుకొని మహిళల రక్షణ కొరకు సాయుధ పోరాట యోధులకు శశిరేఖమ్మ అందించిన సేవలు నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ద్దైద శీను, గోగుల ఇద్దయ్య, కుంచెం బిక్షం,మలికంటి చంద్రశేఖర్ తదితరులున్నారు.



# మహిళల హామీలను విస్మరించి ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వం

**..అంతర్జాతీయ మహిళాదినోత్సవం రోజు ఆర్భాటంగా ప్రకటనలు**

**గోదావరి నికరజలాల్లో రాష్ట్రానికి తీరని అన్యాయం**

**తెలంగాణరాష్ట్రం పై ఏపీ సీఎం చంద్రబాబు కుట్రలు**

*నేరేడుచర్ల,మార్చి 8,(ప్రభాతవార్త:*

రాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో అభయహస్తం పథకాలలో మహిళలకు ఇచ్చిన హామీలను విస్మరించి కేవలం అంతర్జాతీయ మహిళాదినోత్సవం అయిన నేడు ఆర్భాటంగా ప్రకటనలకే పరిమితమైందని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి విమర్శించారు. ఎన్నికలకు ముందు మహిళలకు పెద్ద పీట వేస్తాం అని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారిని దూరం పెడుతున్నారని అన్నారు. మహిళాదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అన్నీ పేపర్లలో మహిళలకు ఇస్తున్న పథకాలపైన ప్రకటనలకు కోట్లాది రూపాయలు ఖర్చుచేసిందన్నారు. కనీసం 100 రోజుల్లో అమలు చేస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయ్యలేదని గుర్తుచేశారు. రాష్ట్రంలో మొత్తం 3 కోట్ల 38 లక్షల మంది ఓటర్లు ఉంటే వారిలో 1.60 కోటి మంది మహిళా ఓటర్లు ఉన్నారు, కనీసం 80లక్షల మందికైన ప్రతి నెల రూ.2500 చొప్పున 16నెలల్లో మహిళలకు ఎంత బాకీ ఉన్నారో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇప్పటి వరకు ఎన్ని స్కూటీలు ఇచ్చారో చెప్పాలన్నారు . హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నియోజకవర్గంలో ఎన్ని స్కూటీ లు ఇచ్చారో వివరాలు ఇవ్వాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మెగా కాంట్రక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని గొడవచేసిన ముఖ్యమంత్రి అధికారంలో వచ్చిన తరువాత సుంకిశాల గోడలు కూలి నీరు బంద్ అయినప్పటికి దానికి కారణమైన మెగాసంస్థను బ్లాక్‌లిస్టు లో పెట్టలేదని విమర్శించారు.పాలమూరు రంగారెడ్డిలోని కొడగంల్,నారాయణ పేట లిఫ్టులకు తొలత వెయ్యి కోట్లు మంజూరు చేసి ఇప్పుడు వాటిలో కమీషన్ కోసం రూ.4500 కోట్ల కు పెంచుతూ క్యాబినెట్లో తీర్మానం చేశారని, మరో వెయ్యి కోట్లు పెంచాలని చూస్తున్నారని ఆరోపించారు.ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటూ అస్తవ్యస్తమైన పాలన చేస్తున్నారని విమర్శించారు,ధాన్యం కొనుగోలు,బియ్యం అమ్మకాలలో వెయ్యి కోట్లు అనినీతి జరిగిందని స్పష్టమైన అధారాలతో టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మీడియా ముందు పెట్టారని ఇప్పుడు హైకోర్టులో సైతం కేసు వేశారని అన్నారు. బంకచర్ల నుంచి అంధ్రరాష్ట్ర సీఎం చంద్రబాబు అక్రమంగా 200టీఎంసీల గోదావరి నీటిని తరలించకపోతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిద్రావ్యవస్థలో ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించడంతో గోదావరి రివర్ బోర్డుకు లేటర్ వ్రాసి చేతులు



దులుపుకున్నారని విమర్శించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశకు 1980 టీఎంసీల నీటిని తెలంగాణకు కేటాయించారు. తెలంగాణ రాష్ట్రానికి అప్పుడే నికరజలాలు 968 టీఎంసీలు వాడుకునే హక్కు ఉందన్నారు.తెలంగాణరాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ముందు చూపుతోనే గోదావరి నీటిని మనం వినియోగించుకోవాలనే లక్ష్యంతో కాళేశ్వరంతో పాటు అనేక ప్రాజెక్టులను నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ద్వారా 200 టీఎంసీలు, సమ్మక్క సారక్క బ్యారేజ్ ద్వారా 65 టీఎంసీలు, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా 10 టీఎంసీలు, ఆదిలాబాద్ లోని వార్ధ ప్రాజెక్టు ద్వారా 16 టీఎంసీల కోసం ప్రాజెక్టును డిజైన్ చేశారని అన్నారు. తెలంగాణ ప్రజలు, రైతాంగం పట్ల కేసీఆర్ కు ఉన్న చిత్తశుద్ధి ఎవరికి లేదన్నారు. చంద్రబాబు తెలంగాణపై కుట్రతో ప్రాజెక్టుల నిర్మాణం నిలిపివేయాలని కేంద్రానికి లెటర్లు వ్రాస్తున్నాడని చెప్పారు.చంద్రబాబు చేస్తున్న తప్పిదాలను నిలదీసే దమ్ము ఇక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ,బిజేపీ నాయకులకు లేదన్నారు. పంట పొలాలకు నిరందక ఎండిపోతున్నాయని,మోసం దగా అవినీతి పాలనపై,హామీల అమలుపై మిలిటెంట్ పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మహిళాదినోత్సవం సందర్భంగా మాజీ ఎంపీపీ లకుమళ్ల జ్యోతిబిక్షంను శాలవాలు, పూలమాలతో సన్మానించారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల, పాలకవీడు మండలాధ్యక్షులు అరిబండి సురేశ్ బాబు, కిష్టపాటి అంజిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, హుజూర్‌నగర్ మాజీ జెడ్పిటీసీ, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్లు కొప్పుల సైదిరెడ్డి, కడియం వెంకటరెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ చందమళ్ల జయబాబు, మండల,పట్టణ కార్యదర్శులు ఎల్లబోయిన లింగయ్య, చిత్తలూరి పెద్దసైదులు, మాజీ కౌన్సిలర్ తాళ్ళూ సాయి, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు నాగరాజు, ఇనపాల పిచ్చిరెడ్డి, మర్రు శ్రీనివాస్,కేఎల్‌ఎన్ రెడ్డి,పసుపులేటి సైదులు,ఇంజమూరి రాములు,శేఖర్,సుదర్శన్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**- అనూరాధ శ్రీనివాసరావు**

*మేళ్లచెరువు మార్చి 8 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలోగల లేడీస్ క్లబ్‌లో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమాల ప్రారంభ సభలో లేడీ స్ క్లబ్ చైర మ్‌న్ అనూరాధ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగ రంగాల్లో, చట్టసభలలో, అసెంబ్లీలో, పార్లమెంట్‌లో, వ్యాపార, వాణిజ్యరంగాల్లో గ్రామ స్థాయి నుంచి దేశస్థాయి వరకు మహిళలు అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. బాలికలంతా శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో ముందుండాలని, విమానరంగంలో, సైనికరంగంలో, రక్షణశాఖల్లో అన్ని విషయాల్లో మహిళలు పురుషులతో సమానంగా దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో లేడీస్ క్లబ్ సభ్యులు,కాలనీలోని మహిళలు,బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి న్యాయం చేయాలి

*మేళ్లచెరువు మార్చి 8 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల సిబ్బంది సిఐటియు ఆధ్వర్యంలో శనివారం మండల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. చాలా సంవత్సరాల ను ంచి గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జనవరి గ్రీన్ ఛానల్ వేతనాలు వెంట నే ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం మండల కార్యదర్శి వ ట్టెపు సైదులు,అన్ని గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## దిర్శించర్ల బాప్టిస్ట్ చర్చికి మంత్రి ఉత్తమ్ ఐదు లక్షల విరాళం

*నేరేడుచర్ల మార్చి8 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలందిర్శించర్ల గ్రామంలోని ఉప్పలలేవి సెంటినరీ బాపిస్ట్ చర్చి అభివృద్ధికి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాదఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వగా శనివారం చర్చి ఫాదర్ పి. శ్యామ్ డేవిడ్, అభివృద్ధి కమిటీకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోణతంచిన్న వెంకటరెడ్డి, పాలకవీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ అందజేశారు,ఈకార్యక్రమంల మాజీ జెడ్ పి టి సి రాపోల ఎనరసయ్య,నేరేడుచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, పాలకవీడు , మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మోదాల వెంకట సైదులు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్ ,మార్కెట్ డైరెక్టర్ పగిడిపాటి సైదిరెడ్డి, జొన్నలగడ్డ సైదులు, రాపోలు అబ్రహం, దేవయ్య,తుర్క వెంకటేశ్వర్లు, ఉప్పలలేవి సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## నేడు సీతారామాంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవం

*మిర్యాలగూడ, మార్చి 8 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని ఈనెల 9ననిర్వహించనున్నట్లు అలయ కమిటి ప్రతినిధులు తెలిపారు. అదివారం ఉదయం శ్రీసీతారామచంద్రస్వామి వారికి పంచామృత అభిషేకం, 10 గంటలకు మూలమంత్ర హోమం, పూర్ణహుతి, మధ్యాహ్నం 12 గంటకలు శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం వేదపండితుల పర్యవేక్షణలో వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి అనుగ్రహపాత్రులు కావాల్సిందిగా అలయ కమిటికోరింది. కళ్యాణ మహోత్సవం అలయ ప్రాంగణ అవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ముగ్గురు సిఐలు, ఇద్దరు ఎస్ఐలు బదిలీలు

*మిర్యాలగూడ, మార్చి 8 ప్రభాతవార్త*

మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు సిఐలతో సహా ఇద్దరు ఎస్ఐలపైశనివారం ఒకే సారి బదిలీ వేటు పడింది.మిర్యాలగూడ ఒన్‌టౌన్, టూటౌన్, రూరల్ సిఐలతో పాటురూరల్ ఎస్ఐ బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. వీరి స్థానంలో మిర్యాలగూడ రూరల్ సిఐగాపిఎస్డీ ప్రసాద్, మిర్యాలగూడ ఒన్‌టౌన్‌గా సిఐగా మోతిరాం, టూటౌన్ సిఐగా జి.సత్యనారాయణలు బదిలీపై రానున్నారు.అదే విధంగా వాడపల్లి ఎస్ఐగా శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా ఎం.లక్ష్మయ్యలకు పోస్టింగ్ ఇవ్వగా, ఇక్కడపనిచేస్తున్న రూరల్ సిఐ వీరబాబు, టూటౌన్ సిఐ నాగార్జున, రూరల్ ఎస్ఐ లోకేష్‌లను ఐజి కార్యాలయానికి అటాచ్ చేస్తూ మల్టీజోన్ ఐజీ సత్యనారాయణ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి08,(ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన రోడు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు హు జూర్ నగర్ మున్సిపల్ మాజీచైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి లు ఆర్థికసహాయం గోపాలపురం గ్రామా నికి చెందిన నందిగామ నరేందర్ ఇటీవల జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,కోతి సంపత్‌రెడ్డిలు శనివారం బాదితుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు.నరేందర్ చిత్రపటానికి ఘనంగా నివాళీలు అర్పించారు.మృతుడి కుటుంబ పరిస్థితులు గమనించి బాదితుడు కుటుంబసభ్యులకు రూ 10 వేలు ఆర్థికసహకారం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లాఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు,ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య.మాజీసర్పంచ్ సిద్దెల బిక్షం,చీకూరి అంజయ్య, చీకూరి రామయ్య. మాసంపల్లి సైదులు.కాల్వ కరెంట్ వేంకటేశ్వరావు,గ్రామనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆత్మహత్యలు, బాధలు పాలకులకు పట్టవా

**సాగునీటి పై మాట తప్పిన బీర్ల ఐలయ్య రాజీనామా చేయాలి**

*రాజాపేట, మార్చి 8 ప్రభాతవా*

రాజపేట ప్రాంతం నుండి సాగునీరు మండల ప్రజలకు అవసరపడకుండా ముందుకు వెళ్లడం, మండలంలో పంటలు అడ్డగోలుగా ఎండిపోవడం కు బాధ్యుడైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంటనే పదవికి రాజీనామా చేయాలని టిఆర్ఎస్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆయన రైతులతో కలిసి ఎండిన పంట పొలాల వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రకారం కాలేశ్వరం ద్వారా మండలానికి గొలుసు కట్టు చెరువులను నింపే కార్యక్రమాన్ని ప్రారంభించలేదని అన్నారు. రైతుల కష్టాలు ఆత్మహత్యలకు కాంగ్రెస్



ప్రభుత్వానికి పట్టవాని ప్రశ్నించారు. వెంటనే కాల్వల పనులు ప్రారంభిస్తే బాగుంటుందని లేకపోతే రైతుల ప్రజా ఆగ్రహానికి బీర్ల ఐలయ్య గురికాక తప్పదు అన్నారు.

# ఎండిన వరి పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**మదర్ డైరీ, విజయ్ డైరీ పాడి రైతుల బకాయి బిల్లులు చెల్లించాలి**

**వారం రోజుల్లో చెల్లించకపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తాం.**

*భువనగిరి రూరల్ మార్చి 8 ప్రభాతవార్త*

:తెలంగాణ జాతిపిత కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండగల ఉండేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో పొలాలు ఎండిపోతున్నాయని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రైతులతో కలిసి మండలపరిధిలోని హనుమాపురం, మన్నె వారి పంపు, వడపర్తి, చందుపట్ల, బండ సోమవారం, గౌస్ నగర్, ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో ఎండిపోయిన పంటపొలాలను పరిశీలించారు. అనంతరం నాగిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వడపర్తి గ్రామంలో తాగునీటి సమస్య ఉందని, సాగునీటి సమస్యతో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్కు చిత్తశుద్ధి ఉంటే మల్లన్న సాగర్ నుంచి బస్వాపురం రిజర్వాయర్ కు నీటిని వదలాలన్నారు. బస్వాపురం ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. వడపర్తి వద్ద నీటిని విడుదల చేయాలని, వరంగల్ హైవే దీప్తి హోటల్ వద్ద నిలిచిన పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. శామీర్ పేట వాగు నుంచి కాల్వను తీసుకొచ్చి బునాదిగానికాలువ ద్వారా నీళ్లు పారించే అవకాశం ఉందని గతంలో ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేకు విలేకరుల సమావేశంలో సూచించినట్లు తెలిపారు. మదర్ డైరీ



పాలు ఐదు బిల్లులు, విజయ డైరీ పాడి రైతులకు మూడు బిల్లులు బకాయిలు ఉన్నాయని , ఒకవైపు పంటలు ఎండిపోవడం, మరొకవైపు పాడి రైతుల పాల బిల్లులు సకాలంలో అందకపోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారం రోజులలో ఈ సమస్యను పరిష్కరించకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగం పాండు, నాగిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, చందుపట్ల పిఏసిఎస్ బ్యాంకు మాజీ చైర్మన్ బలుగూరి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మాజీ ఎంపిపి లు లక్ష్మీనారాయణ గౌడ్, కిశవపట్నం రమేష్, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, సిరివెనికుంట మాజీ సర్పంచ్ పడాల అనిత వెంకటేశ్వర్లు, తుక్కాపూర్ మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, మండల కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు ఆశా వర్కర్లకు ఏఎన్ఎం లకు గ్రామపంచాయతీ మహిళ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, పంజాల సత్తయ్య, లాలయ్య, రవీందర్ రెడ్డి, ప్రవీణ్, రాఘవేందర్, వేణు, లింగేష్, మహేష్, శ్రీనివాస్ గౌడ్, నిఖిల్ రెడ్డి, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టైగర్ చారిటబుల్ ట్రస్ట్ పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్తా, పంజాల సదానంద గౌడ్, ముఖేష్, ప్రవీణ్, వేణు శ్రీనివాస్, శ్రీశైలం, వెంకటేష్, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు గాదె కవితా నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య మహిళా కార్మికులను సన్మానించి చీరలు పంపిణీ చేశారు. మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపించేశారు. ఎయిమ్స్ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పండ్లు పంపించేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల అశోక్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్, పట్టణ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి, నాయకులు గుంటిపల్లి లక్ష్మీనారాయణ, జక్కి నగేష్, ఆల్వాల కాటమయ్య, పంజాల రామారావు, ఎండి మిట్టు, పరంకుశం, ఈశ్వర్, గణేష్, ఐలేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పెంకిర్యాల మహర్షి మోడల్ హైస్కూల్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి మల్లేష్ గౌడ్ మహిళా ఉపాధ్యాయులను శాలువలతో ఘనంగా సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ పి. జ్యోతి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

*గుండాల, మార్చి 8 ప్రభాతవార్త*

:ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన గుండాల మండలం తుర్కలలశాపురం గ్రామానికి చెందిన కునగళ్ల ఉమారాణి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని స్థానిక బిఆర్ఎస్ నేతలు అతని కుటుంబానికి అందజేశారు. తల్లిదండ్రులు కునగళ్ల లక్ష్మీ, సైదులు లు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై చనిపోవడంతో ఒక్కగానొక్క కుమార్తె అనాథగా మారారు. నిరుపేద కుటుంబాన్ని అక్కున చేర్చుకోవడానికి బిక్షమయ్య గౌడ్ చొరవ చూపడం పట్ల స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, కునగళ్ళ గణేష్ ,నాయకులు వడపల్లి సోమన్న, పురుగుల మత్స్యగిరి, జక్కుల లింగస్వామి, ఎలిమినేటి నాగరాజు, వంగూరి అనిల్, కారు పోతులసాయి, పురుగుల లింగస్వామి, కునగళ్ల ఉప్పలయ్య ,కునగళ్ల వెంకటయ్య ,కునగళ్ల రాములు, ఎండి .జిల్లానీ తదితరులు పాల్గొన్నారు






# స్వామి వారి నామస్మరణలతో కొనసాగిన పల్లకి సేవా మహోత్సవం

**నేడు పూర్ణాహుతితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు**

*రాజాపేట, మార్చి 8 ప్రభాతవార్త*

రాజాపేట మండలం రేణిగుంట గ్రామ శివారులోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి. శ్రీ స్వామివారి పల్లకి సేవ మహోత్సవ కార్యక్రమం రేణిగుంట రాజపేట గ్రామాలలో ప్రధాన



వీధుల గుండా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా భక్తజనులు భజనలు జయ జయ ద్వారాలు సంకీర్తనలు, దేవదేవుని నామస్మరణతో కొనసాగింది. ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసరావు దంపతులు కుటుంబ సభ్యులు దాతలు భక్తజనులు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తో రెండు గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభనెలకొంది. భక్తి పాటలు భజనలు చేస్తూ స్వామివారి నామస్మరణతో పల్లకి సేవ మహోత్సవం కొనసాగగా భక్తజనులు దర్శనం చేసుకుని జన్మ ధన్యులయ్యారు. అంతకుముందు సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలం తీర్థ ప్రసాద గోష్టి చతుష్టానార్చన మూల మంత్రమూర్తి మంత్ర హోమాలు పూర్ణాహుతి బలిహరణ మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఆరు రోజుల బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు ఆదివారం మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ఉత్సవాలు మూయనున్నాయని ఆలయ ట్రస్ట్ సభ్యులు వివరించారు. వైదిక కార్యముక్రమ నిర్వాహకులు మంగళగిరి నవీన్ ఆచార్యులు ఇతర అర్చక బృందం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్

*తుర్కపల్లి, వ మార్చి 8 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోగల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయి దామ ఆశ్రమ శ్రీ రామానంద స్వామీజీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ములకలపల్లి విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, రాజపేట మండలంలోని మాంటిసోరి స్కూల్, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, చీకటిమామిడి గ్రామంలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, కీసర గ్రామంలోని అరుంధతి విద్యాలయ హై స్కూల్ తో కలిపి 5 పాఠశాలల్లో వివిధ రకాల క్రీడలు నిర్వహించి బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు షీల్డ్ తో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ కౌసల్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. రాబోవు కాలంలో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప ,సింగం వెంకటేశం, అంబటి చెన్న కిష్టయ్య, అప్పల గోపాల శర్మ, డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపల్స్ సకినాల వెంకటప్రసాద్, ప్రసన్న, విజయలక్ష్మి, సిద్దులు, బిబిన్, నాగేష్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

<u>తిరుమలగిరి మార్చి 8 ప్రభాతవార్త.</u>

రాష్ట్రంలో మాదిగలకు 11 రిజర్వేషన్లు కల్పించాలని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ కందుకూరి సోమన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరాస్తాలో. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ లను ఏ బి సి కాకుండా ఏ బి సి డి నాలుగు గ్రూపులుగా సామాజిక వెనుకబాటుత్నన ఆధారంగా వర్గీకరించాలని, రాష్ట్ర మంత్రివర్గంలో ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీం అక్తర్ రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన నివేదికలో ఉన్న లోపాలను సరిచేసి శాస్త్రీయంగా అధ్యయనం చేసి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ల ను కల్పించాలని, ఎస్సీలను ఏ బి సి డి లు గా 4 గ్రూపులుగా సామాజిక వెనుక బాట త్నన ఆధారంగా వర్గీకరించాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో. సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య , సిపిఎం పార్టీ నాయకులు కడెం లింగయ్య , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మండల పెద్దలు జేరిపోతుల యాదగిరి, కందుకూరి శ్రీను మాదిగ, ఎం



ఈ ఎఫ్ మండల నాయకులు కందుకూరి అంజయ్య మాదిగ, టిఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్ , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొండగడపల శ్రీనివాస్ మాదిగ , వి హెచ్ పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోతరాజు సురేష్ మాదిగ, డప్పు కళాకారుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందుకూరి రవి మాదిగ, డప్పు కళాకారుల తిరుమలగిరి మండల ఉపాధ్యక్షులు జేరిపోతుల శ్రీకాంత్, సురేష్, కొమ్ము సోమయ్య, కందుకూరి మహేష్, ట్రాన్స్ జెండర్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చిప్పలపల్లి నిహారిక, కందుకూరి మల్లయ్య, కందుకూరి యాదగిరి, పల్లెర్ల పెద్ద వెంకటేష్, పోతరాజు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువే

<u>నూతనకల్... మార్చి 08 ప్రభాత వార్త.</u>



కాశేశ్వరాన్ని కెసిఆర్ కి అప్పజెప్పండి మూడు రోజుల్లోనే సాగునీరు అందించి రైతులను ఆదుకుంటామని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలోని ఎండిపోయిన వరి పంటలను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం కాశేశ్వరం నీటి ద్వారా ఈ ప్రాంతంలోని రెండు పంటలకు సాగునీరు అందించామని ఈ సంవత్సరం ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ పూర్తిగా నిండిన ఎందుకు నీళ్లు ఇవ్వలేకపోతున్నారని వారు మండిపడ్డారు కాశేశ్వరం నీటి ద్వారానే ఈ ప్రాంతం సస్యశ్యామలం అయిందని కెసిఆర్ కు కాశేశ్వరం ప్రాజెక్టును అప్పగించినట్లయితే మూడు రోజుల్లోనే చివరి ఆయకట్టు వరకు నీరు అందించి చూపెడతామని రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు వలనే ఈ ప్రాంత రైతులకు శాపంగా మారిందని అన్నారు ప్రాజెక్టులలో నీరు ఉండి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అజ్ఞానం వల్ల వరి పొలాలకు నీళ్లు అందడం లేదని 2014 కంటే ముందు ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని తెలంగాణ ముఖ్యమంత్రి కి మంత్రులకు ఎమ్మెల్యేలకు డబ్బులు దోచుకోవడం ఒకటి మాత్రమే తెలుసని ఆరోపించారు తుంగతుర్తి నియోజకవర్గం లో పంట పొలాలు ఎండిపోతుంటే నీళ్లు అందించాలనే సోయి ప్రభుత్వానికి గాని ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధుల గాని లేదని అన్నారు ఇది కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువే అని అన్నారు ఈ ప్రాంతంలోనే ఇసుక వనరులతో జేబులు నింపుకోవడానికి ఎడారిగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నీటి శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రాంతంలోని చివరి ఆయకట్టు వరకు నీరు అందించడానికి కూడా కాశేశ్వరం సిద్ధంగా ఉందని తెలిపారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేసి రైతన్న ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహిళా దినోత్సవం

<u>తిరుమలగిరి మార్చి 8 ప్రభాతవార్త</u>



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లో చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ ఆధ్వర్యంలో మార్కెట్ పనిచేస్తున్న మహిళలందరిని శాలువాలతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తికి చైర్మన్ ప్రత్యేక వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్, మమ్మద్ ఆఫీస్, పాలెపు చంద్రశేఖర్, దొడ్డ రమేష్, ఆంగోతు రాములు నాయక్, సోమయ్య, యస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రాజు, సుధాకర్ నాయక్, రాములు నాయక్, సైదా నాయక్, భీమా నాయక్, హమాలీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేణారెడ్డిని సన్మానించిన ఏఎంసీ చైర్మన్ గిరిధర్ రెడ్డి

<u>నూతనకల్.. మార్చి 08 ప్రభాత వార్త.</u>

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన కొప్పుల వేణా రెడ్డి . ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలను శనివారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి సూర్యాపేట జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బండపల్లి సాగర్ గౌడ్ నకిరేకంటి వెంకన్న గాజుల వెంకటయ్య నకిరేకంటి మధు యూత్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మరికంటి అశోక్ బండపల్లి మహేష్ నవ్విల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఎండిన పంట పొలాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ప్రకటించాలి

<u>తుంగతుర్తి. మార్చి 8. ప్రభాతవార్త</u>



ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీళ్లు వస్తాయనే ఆశతో రైతాంగం యాసంగి వరి నాట్లు వేశారని చివరకు పొట్ట దశలో ఉన్న పొలాలు నీళ్లు రాక ఎండిపోతుంటే రైతులు ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు శనివారం సూర్య తండ పరిధిలోని ఎండిన పంట పొలాల లో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ను బదనం చేయడం కోసం మేడిగడ్డలో నీళ్లు ఆపకుండా అన్నారం సుందిళ్ల ప్రాజెక్టులు నింపకుండా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ఇసుకను లారీలకొద్ది వ్యాపారం చేస్తున్నారని అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా మోటర్లు నడిపించి నిలిచే అవకాశం ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఈ సీజన్లో చెరువులు నిండుగా నిండి అలుగులు పోసే పరిస్థితి ఉందని అన్నారు ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువులన్నీ వెలవెల బోతున్నాయని అన్నారు. కావాలని నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంటలు ఎండబెట్టిందని అన్నారు.ఈ పరిస్థితి నుండి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీళ్లు అందించి రైతులను కాపాడాలని రైతులు పదేపదే వేడుకున్న పట్టించుకునే నాధుడే లే డని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్. ఎంపీటీసీ. జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ బిఆర్ఎస్ పార్టీ తరపున నిలబడే అభ్యర్థులను గెలిపించాలని కోరారు మాజీ సర్పంచ్. లకావత్ యాకూబ్ నాయక్. మాజీ ఎంపీటీసీ మాన్సింగ్.శీను నాయక్. మంగు నాయక్. బిక్షం నాయక్.యాదగిరి నాయక్. వెంకన్న నాయక్. బద్దు నాయక్. మహిళా రైతులు పాల్గొన్నారు

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

<u>ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)</u>

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించి అదనపు ఎస్పి లు నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ సిబ్బందికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని గౌరవంతో సన్మానించి, జిల్లా పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపామని అన్నారు. అలాగే మహిళలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని అన్నారు. సమాజం అభివృద్ధి చెందుతుంది, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, అక్కడక్కడ మహిళలు కొన్ని రకాల వేధింపులకు గురవుతున్నారని, దీనిపై కేసులు నమోదౌతున్నాయని తెలిపారు. సృష్టి కి మహిళా మూలకారణం అలాంటి మహిళలను ఎల్లప్పుడూ గౌరవించి సముచిత స్థానం కల్పించాలని అన్నారు. పురుషులు అహంకార ధోరణికి పోకుండా మహిళను, ఇల్లాలుని అర్థం చేసుకుని మెలగాలని కోరారు. ఈ కార్యక్రమం నందు ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డిఎస్పి నరసింహ చారి, ఖి. లు నారాయణ రాజు, నరసింహ, ఖిఖీ. లు సురేష్, రాజశేఖర్, అశోక్, సాయి రాం, మహేష్, తిఖి మహిళా సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

# మహిళ లేకుంటే సృష్టి లేదు

## మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త*

మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించినప్పుడే పల్లెలతో పాటు రాష్ట్రం, దేశాలు సైతం పురోభివృద్ధి సాధిస్తుందని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గాంధీ గ్లోబుల్ ప్యామిలీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు మరింత ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్య మహిళా కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, మహిళలు లేనిదే సృష్టి లేదని, సమాజంలో స్త్రీలు గౌరవించబడతారో సమూల అభివృద్ధి సాధించడం సాధ్యమౌతుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో బలెట్టు షాపులు నిర్మూలించాలని మహిళలతో సామూహికంగా ప్రతిజ్ఞ చేయించారు. గాంధీ గ్లోబుల్ ప్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య రాజు అధ్యక్షతన



జరిగిన ఈ కార్యక్రమంలో డా॥ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్య, పోలోజు శ్రీలత, తూర్పునూరి భవానీ, కాసాని ఐలమ్మ, పోలోజు జయశ్రీ, బద్దం స్వప్న, సుర్వి మంజుల, యానాల రాధిక, జాన్సీరాణి, సువర్ణలక్ష్మీ, కొనని పద్మ, పల్సం నిర్మల, యామిని, సూరోజు శోభ, నెక్కంటి అనూష, జొన్నల రమ, జూకంటి రేవతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు అన్నదానం చేశారు.

పోలీస్ స్టేషన్‌లో..చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్‌పెక్టర్ నమ్మదకుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు సిబ్బందిని ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఎస్ఐ కృష్ణమాల్, ఎఎస్ఐ యాదవరెడ్డి తదితరులున్నారు.

# మహిళల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

*చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అణచివేతకు గురి చేస్తుందని బిజెపి మహిళా నాయకురాలు ఆరోపించారు. ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమన్ని విస్మరించిందన్నారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలను అమలు చేయాలని ప్లే కార్డులను పట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, సీనియర్ నాయకురాలు రామనగోని దీపిక శంకరయ్య, తడక సురేఖ, నూనె మాదవి, పోలోజు గాయత్రి, రేవెల్లి స్వప్న, గోశిక నీరజ, ఊడుగు విజయలక్ష్మీ, ముత్యాల పుష్ప భూపాల్‌రెడ్డి, వనం జయశ్రీ, పిల్ల అంజమ్మ, ఊదరి శారద, వర్మ నాగమణి, అమృతం కృష్ణవేణి, పర్నె గాయత్రి, బొడిగె పద్మ, బొడ్డు రేణుక, మహేశ్వరీ, పల్సం ఇందిరా, నల్లంకి జ్యోతి, కాట్రోతు లక్ష్మీ, పి.జ్యోతి, ఎన్.సరిత, గోశిక



లావణ్య, పర్నె రాణి, ఇటకాల విజయ, బండారు సంతోష, బాతరాజు లక్ష్మీ, కురుమిద్దె నవ్య, వీరమల్ల ధనలక్ష్మీ, మాదగోని వజ్రమ్మలతో పాటు బిజెపి నాయకులు రామనగోని శంకరయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కడారి ఐలయ్య, వెంకటేశం, వనం ధనుంజయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో..పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఆరోగ్యంపై ప్రముఖ వైద్య నిపుణురాలు డా॥శ్వేతా ప్రియాంకచే అవగాహన కల్పించారు. అనంతరం పారిశుద్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, పట్టభద్రుల సంఘం జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీరాములు, మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్యగౌడ్, దబ్బటి శేఖర్ తదితరులున్నారు.




# మహిళలకు సహస్త్ర ఫౌండేషన్ నిరంతరం అండ

*చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సహస్త్ర ఫౌండేషన్ ఆద్వర్యంలో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు డా॥చినుకని శివప్రసాద్ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఫౌండేషన్ అద్యక్షులు చినుకని యువరాజు, విశ్రాంత ఉపాద్యాయులు బాతరాజు ఆగయ్య, గ్రామ మహిళలు తదితరు పాల్గొన్నారు.

# మహిళలకు సమానమైన పనికి సమాన వేతనం కల్పించాలి

*చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త*

మహిళలకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఐద్వారా జిల్లా




అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరీ అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక చందన స్కూల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐల సంయుక్తంగా ఐద్వా పట్టణ అధ్యక్షురాలు చింతకింది శారద అధ్యక్షతన మహిళా హక్కులపై సెమినార్ నిర్వహించారు. సెమినార్‌లో డా॥శ్వేతా ప్రియాంక మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యమ్రకంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, ద్వా నాయకులు ఎండి.రేష్మా, బత్తుల జయమ్మ, దొడ్ల అండాలు, భవనాలపెల్లి సునంత, కొత్త స్వరూప, వ్వప్న తదితరులున్నారు.

# మహిళలే సమాజానికి దిక్సూచి

## - మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్



*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 8 ప్రభాతవార్త*

మహిళలే ఆదర్శవంతమైన సమాజానికి దికూ స్చిలని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, గౌడ ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షులు బెల్లంకొ ండ రాంచ ందర్‌గౌడ్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కౌండిన్య గార్డెన్ ఫంక్షన్‌హాల్‌నందు నిర్వహించిన మహిళ దినోత్సవ ం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కుటుంబానికే కాకుండా సమాజంలో మార్పుకు, అభివృద్ధికి మహిళలే కారణమని అన్నారు. అనేక రంగా ల్లో మహిళలు పురుషుల కంటే గొప్పగా రాణిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా గౌడ మహిళలను, మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో గౌడ ఉద్యోగ సంఘం గౌరవ అధ్యక్షులు వీరస్వామిగౌడ్,ఉపాధ్యక్షులు కుక్కడపు సైదులుగౌడ్,నాయకులు గురవయ్యగౌడ్,నియోజకవర్గ అధ్యక్షులు తు మ్మల శ్రీనివాస్‌గౌడ్,మొక్క రమేష్‌గౌడ్,బూర సైదయ్యగౌడ్,నియోజకవర్గ అధ్యక్షులు గండు వీరస్వామిగౌడ్,దొంతగాని పుల్లయ్యగౌడ్,వల్లపుదాను కృష్ణగౌడ ,గౌడ్,మహిళ ఉద్యోగులు,మహిళలు,గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమ దోపిడీ చేయిస్తున్న యాజమాన్యాలు పట్టించుకోని అధికారులు

*భువనగిరి రూరల్ మార్చి 8 ప్రభాతవార్త*



:ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న సంఘటనలు తెలిసి అధికారులు పట్టించుకోవడంలేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని ఇండస్ట్రీ ఏరియాలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న పలు ప్రైవేటు పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని యాజమాన్యాలు తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొని కంపెనీలోనే నివాసం ఉంచుకుంటూ ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా అదనపు గంటలు పనిచేఇంచుకకుంటూ లాభాలు గడిస్తున్నారని, ఈ విషయంపై లేబర్ అధికారులు కళ్ళు ఉండి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఇండస్ట్రీ ఏరియాలో కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు పులేందర్, రమేష్, గణేష్, ఐలేష్, వెంకయ్య, కొమురయ్య, లక్ష్మీ, ఎల్లమ్మ, పుల్లమ్మ, హేమలత, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# మహిళా హక్కులపై సెమినార్ ను జయప్రదం చేయాలి

*భువనగిరి రూరల్ మార్చి 8 ప్రభాతవార్త*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా న్యాయవాదుల సబ్ కమిటీ ఐలు ఆధ్వర్యంలో 9న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళా న్యాయవాదుల హక్కుల పై సెమినార్ సదస్సును జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం భువనగిరి బార్ అసోసియేషన్ లో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని చట్టపరంగా మహిళలకి ఉన్న హక్కులను సమీక్షించి మరిన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చట్ట సవరణలు చేయాలన్నారు. 2019 తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్లో నమోదు చేసుకున్న మహిళా న్యాయవాదులకీ హెల్త్ కార్డులు ఇవ్వాలని హెల్త్ కార్డుల్లో మెటర్నిటీ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు జస్టిస్ రాధా రాణి, జస్టిస్ రజిని, చంకీ రాజ్, ఐలు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ శైలజ రాష్ట్ర కన్వీనర్ లు హాజరవుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఐలూ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, చింతల రాజశేఖర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మట్ట వెంకటేశ్వర్లు, సాంస్కృతిక కార్యదర్శి బొడ్డు కిషన్, జి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

*అడ్డగూడూరు, మార్చి 08 ప్రభాతవార్త:*

మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పా ఠశాలలో శనివారం అం తర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 5 నుండి 9వ తరగతి విద్యార్థులకు వ్యాచారచన పోటీలు నిర్వహిం చారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీజీనా చౌదరి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పల్లకీ సేవా మహోత్సవం

*రాజాపేట, మార్చి 7 ప్రభాతవార్త:*

రాజపేట మండలం రేణిగుంట శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణ అనంతరం భగవత్ భక్తులందరూ హరే రామ హరే కృష్ణ రామనామ సంకీర్తనతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది అనంతరం భక్తులకు మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు గొట్టం రాఘవేందర్ కూర బద్రీనాథ్ ఎల్లారెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసరావు, పలువురు పుణ్య దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవానికి రాజాపేట మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ స్వామివారి కళ్యాణ మహోత్సవం తిలకించి అన్నప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామి వారి అమ్మ వార్ల అనుగ్రహంకు పాత్రులైనారు సాయంత్రం రఘునాథపురం వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.శనివారం రోజు పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు సభ్యులు చెప్పారు.

## రాజపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

*రాజాపేట, మార్చి 8 ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రాజపేట మండలంలో పలువురు మహిళలను సత్కరించి వారి సేవలను త్యాగాలను కొనియాడారు. రాజపేట మండలం బేగంపేట గ్రామంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ తెలంగాణ మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు కమటం జ్యోతి వెంగళ విమల అధ్యక్షా ఈ కార్యక్రమం జరిగింది జ్యోతి విమల మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాలలో ముందుండాలని కోరారు జననం నువ్వే గమనం నువ్వే స్ఫూర్తినివ్వే కర్మం నీవే అని సూక్తులను గుర్తు చేసుకోవాలని అన్నారు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు మహిళలపై జరుగుతున్న దాడులపై కఠినమైన చట్టాలను చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నందిని శాంతి శిరీష శ్రీ వాణి హరిత వర్ష పాల్గొన్నారు. పుట్టగూడెంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. మారుమూల గిరిజన తండాల్లో మహిళా దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకర విషయం అని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ అన్నారు మహిళలతో కేక్ కట్ చేయించి వారికి సన్మానం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు విశ్వ ప్రగతి పగ్గాలు చేపట్టి మహిళ శక్తికి నిరాజనాలు శ్వాసక్తితో సాధికారత సమన్వయం సాధిస్తూ అన్ని రంగాల్లో తమ ఉనికిని చాటాలని అన్నారు అన్ని టెక్నాలజీ సౌకర్యాలు కలిగి ఉన్నప్పటికీ పురుషులం అయిన మనం మహిళలకి గడప దాటించలేకపోతున్నామని అన్నారు మహిళలకి అన్ని రంగాల ను మనం వెన్నుగా ఉండి వారికి ముందుకు నడపాలని అన్నారు

## క్లాస్ మెంట్ కు ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు

*తుర్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం తిరువలపురం గ్రామానికి చెందిన కలకొండ వెంకటేష్ చారి ఆరోగ్య కారణాల రీత్యా ఒక కాలు తొలగించడంతో వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 వ సంవత్సరంలో చదువుకున్న తోటి స్నేహితులు ధైర్యం చెప్పి 33 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇక ముందు ముందు కూడా ఏదైనా అవసరం ఉంటే సహాయం చేస్తామని భరోసా కల్పించారూ ఈ కార్యక్రమంలో వాసాలమర్రి ,కొండాపురం, తిరుమలపురం గ్రామాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి, ,మార్చి 8 ప్రభాతవార్త*



తురకపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని శ్రీ విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ దశరథ కౌసల్య, డైరెక్టర్ ప్రతిభ, ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ప్రసన్న, విజయలక్ష్మి, శైలజ, లావణ్య, శిరీష, రాజేశ్వరి, జకియా, కల్పన, ఉమారాణి, రాజశ్రీ ,రంజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

*మోటకొండూర్ మార్చి 7 ప్రభాతవార్త:*



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు , బిజెపి జిల్లా నాయకుల తండ కృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ మహిళా సిబ్బంది ని శాలువాలతో శనివారం సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి, అలేటి నాగరాజు, బాల్ద నర్సింహులు, గడ్డం రమేష్, భూమాండ్ల సతీష్,భూమాండ్ల మురళి శనిగరం ప్రదీప్, గ్రామస్తులు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం పంపిణీ

*మోటకొండూర్ మార్చి 8 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన ఈనాడు రిపోర్టర్ బొజ్జ రమేష్ మాతృమూర్తి బొజ్జ చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకోని కంది శశిధర్ రెడ్డి పౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాం రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, బొజ్జ రమేష్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు పాత్రికేయ మిత్రులు తదితదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం.

*తిరుమలగిరి మార్చి 8 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ మరియు మాజీ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను గౌరవించాలని మహిళల పట్ల ఎవరు కూడా దురుసుగా మాట్లాడవద్దని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వై నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ జమిలాల్ కందుకూరి లక్ష్మయ్య గిలకత్తుల రాము గౌడ్ వీరు నాయక్ కుదురుపాక రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వామపక్ష సంఘాల పోరాటాల ఫలితమే మహిళా హక్కులు

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 8, ప్రభాతవార్త :*



వామపక్ష మహిళా సంఘాల ఉద్యమాల ఫలితంగానే మహిళలకు అనేక రకాలైన హక్కులు సాధ్యమయ్యాయని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా హుజూర్ నగర్ పట్టణం లో సిపిఎం, ఐద్వాల ఆధ్వర్యం లో నిర్వహించిన మహిళా దినో త్సవ కార్యక్రమం లో గౌరవంగా జీవించడం మా హక్కు అనే అంశంపై ఆమె మాట్లాడుతూ 1857 మార్చి 8 న అమెరికా లోని న్యూయార్క్ పట్టణంలో కుట్టు మిషన్ నడిపే మహిళ లు శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరా టం చేశారన్నారు. పని చేసే ప్రదే శం లో మహిళలకు ప్రాథమిక సౌకర్యాలు,పని గంటల తగ్గింపు శ్రమదోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సందర్భంగా146 మంది మహిళల ను అప్పటి ప్రభుత్వం కాల్చి చంపింది అన్నా రు. స్వాతంత్రం వచ్చి ఎన్నో ఏళ్లు గడిచిన నేడు దేశంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. నేడు అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. మహిళలు ,భ్రూణ హత్యలు, కులం దురంకార హత్యలు, అణిచి వేతకు వ్యతిరేకంగా స్వేచ్ఛ సమానత్వాల కోసం, రక్షణ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు ఐద్వా నాయకురాల్లు నర్సింగ్ లింగమ్మ,ఇందిరాల లక్ష్మి, ఇందిరాల ఆదిలక్ష్మి, పులిచింతల లక్ష్మమ్మ, వివిధ ప్రజా సంఘాల నాయకులు శీలం శ్రీను,పాశం వెంకట నారాయణ, తురక వీరయ్య, చిన్నం వీరమల్లు, రేపాకుల మురళి,జక్కుల వెంకటే శ్వర్లు, శీలం వెంకన్న, పంగ వెంకటి, గణపవరపు శ్రీను, ఝాన్సీ, గణప వరపు ముసలప్ప, ప్రియాంక, పురుషోత్తం,రామనర్సమ్మ, గంగమ్మ పాపమ్మ, సయమ్మ, సుభద్ర, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాధికారతే లక్ష్యంగా మహిళలు

*గరిడేపల్లి, మార్చి 8, ప్రభాతవార్త :*



ఆధునిక సమాజంలో సాధికారతే లక్షయంగా మహిళలు ముందుకెళ్లటం ఎంతో హర్షించదగ్గ పరిణామమని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ ఇన్చార్జ్ డి నరేష్ అన్నారు. మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలలో చైతన్యం పెరిగిందని, అన్ని రంగాలలో వారు రాణిస్తున్నారని తెలిపారు. ఇంటి అవసరాలతోపాటు కుటుంబ బాధ్యతలను చూసుకుంటున్న మహిళలు ఎంతో అభినందనీయులని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మహిళలు విద్యారంగంలో రాణిస్తూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కె వి కె సెరికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ టి. మాధురి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందుతూ పురుషులతో సమానంగా పనిచేసుకుంటూ మహిళా సాధికారతను పొందుతున్నారని తెలిపారు. కెవికెలో మహిళలు పెరటి తోటల పెంపకం, కోళ్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, కుట్టు మిషన్ తో పాటు పట్టుపురుగుల పెంపకం తదితర అంశాలపై కేవికేలో శిక్షణ తీసుకుని వారి కుటుంబ ఆదాయాన్ని రెట్టింపు చేసుకుంటున్నారని తెలిపారు. ఆడపిల్లలకు చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయకూడదని వారిని ఉన్నత చదువులు చదివించి వారి కళ్ళపై వారు నిలబడే విధంగా తయారు చేయాలని కోరారు. అనంతరం ఉత్తమ మహిళా రైతులను సన్మానించారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సిహెచ్. నరేష్, ఏ. కిరణ్, కంప్యూటర్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ నరేష్, ఆఫీస్ సూపరిండెంట్ ఉపేందర్, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది హర్షిని, రఘురాం కార్యాలయ సిబ్బందితోపాటు 65 మంది మహిళలు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక, సామాజిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, మార్చి 8 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగిస్తున్న ప్రజా ప్రభుత్వంలోఇందిరమ్మపాలన సాగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ ఫెరేడ్‌గ్రౌండ్స్‌లో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న పట్టణ పేదరికనిర్మూలన సంస్థ(మెప్మా) స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహిస్తున్న వేడుకలకు వెళ్తున్న బస్సులకు అయన జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ఫ్) పరిధిలో మెప్మా గ్రామీణ పేదరిక సంస్థ విలీనమై ఒకే గొడుగు కింద పనిచేసే లక్ష్యంతో చేపట్టిన వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగాప్రకటించిందన్నారు. అందులో భాగంగానే స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రమాద భీమా పథకం, సభ్యుల వయోపరిమితితగ్గింపు, వడ్డీ లేని రుణాలు అందించడమే ఇందిరమ్మ పాలనలో మహిళలచే ఇచ్చే వరం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్‌దేశిడి శేఖర్‌రెడ్డి, టిఎ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లను కల్పించాలి: రవికుమార్ మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్ష3లుతాళ్లపల్లి రవి అన్నారు. శనివారం స్థానిక షెడ్యూల్‌కులాల సంక్షేమ సంఘం భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకొని మహిళలకు జిల్లా అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్, డాక్టర్ జాడి రాజు, మాజీ ఎంపిటిసి బెజ్జం సాయిలతోకలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్, జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, తాళ్లపల్లి ఊర్మిల, టిపిఎస్ఎఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడిరెక్క శైలజ, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ, సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ పెరుమాళ్ల ధనమ్మ, మండల అధ్యక్షురాలుఉష, చైతన్య, దాసరి రమణ, శోభ, చింతమళ్ల దివ్య, ్వప్న, పాలపాటి సుమలత, అరుణ,డివిజన్ అధ్యక్షులు ఎలిజాల ఏడుకొండలు, వెంకటరమణ, పవన్, తాళ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు. బిసి జెఎసి అధ్వర్యంలో..అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జ్యోతిబాపూలే భవనంలో బిసి జేఎసి అధ్వర్యంలో శనివారం మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిసి జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మహిళ అర్థికంగా, స్వయంగా సమృద్ధిగా ఉండాలని, సమాజంలో గౌరవంగా బతకాలనే లక్ష్యంతోఅహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు సుజాత, శారద, నాగలక్ష్మి, నాగమణి తదితరులుపాల్గొన్నారు. అదే విధంగా స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం ఐద్వా అధ్వర్యంలో అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐద్వా, అంగన్‌వాడీ టీచర్స్, అయాలను ఘనంగా శాలువాలతోసిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, రామ్మూర్తిలు సత్కరించారు. సన్మానం చేసిన వారిలో అంగన్‌వాడీ టీచర్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొంది పార్వతి, నాయకురాలు ఇంద్రపల్లి సైదమ్మ, రషీదాబేగం, లలితమ్మ, రజిత, యదాబాయిలున్నారు. మహిళల సాధికారితోనే అభివృద్ధి: శంకర్‌నాయక్‌మహిళల సాధికారికతోనే సమాజాభివృద్ధికి సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని బంజారా ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో మహిళా ఉద్యోగినులు, ఉపాధ్యాయునిలకు స్థానిక లక్ష్మికళ్యాణ మండపంలో బిఅర్‌అంబేద్కర్ యూనివర్సిటీ కెమిస్ట్రీ హెడ్‌అఫ్‌డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ప్రమీల, లలితాబాయి, సరోజ, రమశ్రీ, బుజ్జి, నీలా, రంజిత, అరుణ, సుగుణాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, కిషన్, మక్లా, శంకర్,శ్రీనివాస్, సైదా, వెంకట్రాం, బద్దు, రాంసింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ది చెందాలి: డాక్టర్ జీవన్‌జ్యోతి: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని డాక్టర్ జీవనజ్యోతి అన్నారు. శనివారంస్థానిక పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జనవిజ్ఞానవేదిక, హెచ్‌పివి అధ్వర్యంలో మహిళాన్ని దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవనజ్యోతి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు మహారాణులుగాజీవించాలంటే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మువ్వా రామారావు,కళాశాల చైర్మన్ మహ్మద్‌అలీ, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కందుకూరి సుదర్శన్,ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో ఘనంగా సన్మానం..అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ లయన్స్‌క్లబ్ వనిత డైమండ్ అధ్వర్యంలో మాశెట్టిశ్రీనివాస్‌గీత, ఉప్పల సేవిత, లయన్స్‌క్లబ్ సభ్యులు కర్ర రామిరెడ్డి, గోనుగుంట్ల జనార్ధన్, నాగార్జున కొండ సైదాచారిసుజాత మంగతాయరుతో కలిసి పట్టణంలోని శాంతినగర్ ఎన్ఎస్‌పి క్యాంపులో పారిశుద్ధ్యకార్మిక మహిళలను చీరలతో ఘనంగా సత్కరించారు. దాత ఉప్పల శ్రీనివాస్‌సేవిత దంపతులను పలువురు అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి లక్ష పుష్పార్చన

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రోజున హోమం బలియాహారం లక్షపుష్పార్చన విశేష ఆరోగ్యం కు తీర్థ ప్రసాద వితరణ అంగరంగ వైభోగంగా జరిగింది మరియు సాయంత్రం తిరువీధి ఉత్సవం హనుమంతుడు సేవ హోమం బలిహారం తీర్థ ప్రసాద గోష్ఠ శ్రీ శంకర మహిళా భజన మండలిచే భజన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణం కర్తలు కోట మల్లారెడ్డి పుష్పలత, గౌరవ అధ్యక్షులు పాక నరసింహా యాదవ్, అధ్యక్షులు కోట అంజిరెడ్డి, గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు, నూకల లింగస్వామి యాదవ్, కోట భూపాల్ రెడ్డి, మట్టిపల్లి ఐలయ్య యాదవ్, వేణుగోపాల చారి ,మంచాల నవీన్ ,నీలకంటి లింగస్వామి యాదవ్ ,చుక్క దిలీప్, కోట సత్తిరెడ్డి, కోట చంద్రారెడ్డి ,కట్కూరు వెంకటేష్ ,బోయపల్లి పురుషోత్తం రెడ్డి, కోట లత ,చుక్క మంజుల ,కర్నాటి భార్గవి, పట్నం పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత రాజీమార్గమే వివాదాల పరిష్కారానికి మేలు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 8, ప్రభాతవార్త :**



లోక్ అదాలత్ లో వివాదాల కేసులను శాంతియుతంగా రాజీ చేసుకోవడం సత్వర న్యాయాన్ని పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ అన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించిన సందర్భంగా న్యాయస్థానంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడం వల్ల ఇరుపక్షాలు విజయం సాధించినట్లు అవుతుందనీ ఇరుపక్షాల మధ్య స్నేహపూర్వక మంచి సంబంధాలు మెరుగుపడతాయన్నారు. కోర్టులలో పెరుగుతున్న పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి లోక్ అదాలత్ లే శరణ్యమన్నారు. ఈ లోక్ అదాలత్ లో 2862 క్రిమినల్ కేసులు,11 సివిల్ కేసులలో ఇరుపక్షాల కక్షిదారులు రాజీపడగా వాటిని న్యాయమూర్తి కొట్టివేశారు. అలాగే కక్షిదారులు వివిధ బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల బాపతు 90,000 రూపాయల ను బ్యాంకులకు కా క్షిదారులు చెల్లించడం జరిగింది. అంతేకాకుండా 2,809 కేసులలో తమ నేరాలను అంగీకరించిన కక్షిదారులకు న్యాయమూర్తి రూ 3,73,300 రూపాయలను జరిమానా కక్షిదారులు ఆ మొత్తాన్ని న్యాయస్థానానికి చెల్లించారు. జరిమానా ద్వారా వచ్చిన పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తి జిట్టా శ్యాం కుమార్ ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, కుక్కడపు బాలకృష్ణ, షేక్ సైదా హుస్సేన్, చక్రాల వెంకటేశ్వర్లు, కమతం నాగార్జున తో పాటు న్యాయవాదులు,న్యాయశాఖ సిబ్బంది పానుగోతు సైదా నాయక్, శ్యాం కుమార్, సుశీల, జానయ్య, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### -జిల్లా ఉపాధ్యక్షుడు కోట రామచంద్ర రెడ్డి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ



ప్రజలకు రైతులకు అనేక వాగ్దానాలను విస్మరించిందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటా రామచంద్ర రెడ్డి అన్నారు శనివారం రోజున రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం సభ్యత్వం చేర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హామీల పేరుతో అధికారంలోకి వచ్చి నేడు రైతు సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వమని అన్నారు ఇప్పటికే అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతు భరోసా పేరుతో ఇస్తామని చెప్పి నేటి వరకు రైతు భరోసా కల్పించకుండా సంవత్సరం పాటు ఆలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే రైతులకు రైతు భరోసా చెల్లించాలని అదేవిధంగా రైతంగ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి మొత్తం అధ్వానంగా ఉందని దానివల్ల వర్షాలు వచ్చినప్పుడు చెరువులను తలపిస్తూ ప్రమాదకరంగా ఉన్నాయని వెంటనే తోడు మరమత్తులను చేపట్టాలని ఈనెల 26వ తేదీన జరిగే పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రద చేయాలని వారు కోరారు వీటితోపాటు కార్యక్రమంలో మంచాల మధు రవీందర్ రెడ్డి బుచ్చిరెడ్డిశ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ పాండు రెడ్డి రాములు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు భద్రత కల్పించాలి

*గరిడేపల్లి, మార్చి 8, ప్రభాతవార్త*

:మహిళా కార్మికులకు భద్రత కల్పించే విషయంలో పాలకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఐటియు అనుబంధ సంస్థ అయిన భవన నిర్మాణ కార్మిక సంఘం గరిడేపల్లి పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. మండలంలోని రేగుల గడ్డ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికుల ప్రత్యేక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1910 మార్చి 8న న్యూయార్క్ లో జర్మనీ దేశానికి చెందిన వీరనారి క్లారా జెట్ కిన్ అనే మహిళ నాయకత్వంలో మహిళలను మనుషులుగా గుర్తించాలని మహిళలు చేస్తున్న పనులకు తగిన వేతనం అందించాలని పనిగంటలు తగ్గించాలని 130 దేశాలను ఆహ్వానించి నిర్వహించిన రోజును అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ఈరోజు జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ మహిళ పోరాట యోధులు వీరనారి ఐలమ్మ మల్లు స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి నైజాం నిరంకు చెప్పాలనపై చేసిన సమరభేర ప్రపంచానికి బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మేధావిని అందించిన రామా బాయ్ప్ , ఆరోగ్య సేవలు అందించిన గొప్ప మాతృమూర్తి మదర్ తెరిసా, వీరనారీమణులు సమ్మక్క సారలమ్మ సాహసం స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మహిళలను ఆదర్శంగా తీసుకుని మహిళలు నేటి సమాజంలో ముందుకెళ్లాలని ఆయన కోరారు. భవన నిర్మాణ కార్మికులకు పనిగంటలు తగ్గించాలని, పని ప్రదేశాల్లో మహిళా కార్మికులకు భద్రత కల్పించాలని, అడ్డాల వద్ద షెడ్లు వేయించాలని, 50 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణం మహిళా కార్మికులకు పింఛన్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం మహిళ కార్మికులు వెంకటమ్మ, లక్ష్మి, శ్రీదేవి, వీరమ్మ, కళ్యాణి, భద్రమ్మ, భూలక్ష్మి, స్వప్న, పాషా, నాగుల్ మీరా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మహిళలకు ఘన సన్మానం



*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం లభించింది. శనివారం టిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకులు గొర్ల పద్మ, ముక్కర్ల అండాలు కళ్లెం స్వాతి, మహమ్మద్ రిజ్వానా లను టిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి పూలమాల వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాబా, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్ యాదవ్, నాయకులు షేక్ దావూద్, ఎండి యాకుబ్, వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

మున్సిపల్ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్యార సందీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేరాల సుధీర్, పర్యాల భానుచందర్ గౌడ్, చేరాల మహేష్, కీర్తి సంజీవ, చెక్క సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## 30 పడకల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలి

### -డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*




మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కరు మాత్రమే మెడికల్ ఆఫీసర్ గా పోస్టింగ్ ఉండడంతో ప్రజలు వైద్యం పూర్తిస్థాయిలో అందుకోలేకపోతున్నారని, అదనంగా ఇద్దరూ మెడికల్ ఆఫీసర్లను నియమించాలని అన్నారు. 24 గంటలు వైద్యం అందుబాటులో లేదని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ పోస్టింగ్ నియమించాలని అన్నారు ఈ సర్వేలో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ చేసి 30 పడకల ఆసుపత్రిగా ఏర్పాటుచేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగాఏర్పాటుచేయాలనిఅన్నారు,కార్యక్రమంలో దుబ్బాక జగన్ మంచాల మధు, లక్ష్మీపతి బుగ్గ లక్ష్మయ్య. యాదగిరి, చిన్నపాక సన్నీ, దేవిగారి మహేష్ పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు భద్రత కల్పించాలి

*గరిడేపల్లి, మార్చి 8, ప్రభాతవార్త*

:మహిళా కార్మికులకు భద్రత కల్పించే విషయంలో పాలకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఐటియు అనుబంధ సంస్థ అయిన భవన నిర్మాణ కార్మిక సంఘం గరిడేపల్లి పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. మండలంలోని రేగుల గడ్డ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికుల ప్రత్యేక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1910 మార్చి 8న న్యూయార్క్ లో జర్మనీ దేశానికి చెందిన వీరనారి క్లారా జెట్ కిన్ అనే మహిళ నాయకత్వంలో మహిళలను మనుషులుగా గుర్తించాలని మహిళలు చేస్తున్న పనులకు తగిన వేతనం అందించాలని పనిగంటలు తగ్గించాలని 130 దేశాలను ఆహ్వానించి నిర్వహించిన రోజును అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ఈరోజు జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ మహిళ పోరాట యోధులు వీరనారి ఐలమ్మ మల్లు స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి నైజాం నిరంకు చెప్పాలనపై చేసిన సమరభేర ప్రపంచానికి బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మేధావిని అందించిన రామా బాయ్ప్ , ఆరోగ్య సేవలు అందించిన గొప్ప మాతృమూర్తి మదర్ తెరిసా, వీరనారీమణులు సమ్మక్క సారలమ్మ సాహసం స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మహిళలను ఆదర్శంగా తీసుకుని మహిళలు నేటి సమాజంలో ముందుకెళ్లాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం మహిళ కార్మికులు వెంకటమ్మ, లక్ష్మి, శ్రీదేవి, వీరమ్మ, కళ్యాణి, భద్రమ్మ, భూలక్ష్మి, స్వప్న, పాషా, నాగుల్ మీరా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



మండల పరిధిలోని జిబ్లక్ పల్లి గ్రామంలో గల చైతన్య గ్రామర్ స్కూల్ లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు, ప్రజా ప్రతినిధులుగా అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ పంతంగి భాస్కరా చారి మరియు ఇంచార్జి శ్రవణ్ కుమార్ ఉపాధ్యాయనీలు జ్యోతి, రుక్మిణి, కళ్యాణి, పద్మ, సుజాత, సరిత, వనిత, మనీష, లావణ్య, అఖిల విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామస్థులు పాల్గొన్నారు

## టీ జె యు ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులకు ఘన సన్మానం



*భువనగిరి,మార్చి 8*

భువనగిరి జిల్లా పట్టణంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా టీజేయు మహిళ విభాగం అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళా రెడ్డిని శాలువాతో సత్కరించారు. తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కమిటీ సభ్యుల సారథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సుధగాని నవీన్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

*గరిడేపల్లి,మార్చి8, ప్రభాతవార్త :*

మండలంలోని మంగాపురంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో రాయల సుభాష్ చంద్రబోస్( రవన్న ) క్రియాశీలకంగా పాల్గొన్నారని తెలిపారు. చిన్న వయసులోనే దోపిడీ పీడిత అసమానతలు పోవాలని కలలు కన్నాడని అవి రద్దు కావాలంటే ఎర్రజెండా వెలుగులో వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామ్యక విప్లవాన్ని కొనసాగించాలని అజ్ఞాత దళంలో చేరినాడని అన్నారు.అనేక నిర్బంధాలు దాడులను ఎన్కౌంటర్లను ఎదుర్కొని నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు విప్లవ కమ్యూనిస్టు నాయకుడిగా జీవించాడని అన్నారు.భారత విప్లవ ఉద్యమంలో కామ్రేడ్ రవన్న పాత్రను మరవలేవని అన్నారు.48 ఏళ్ల అజ్ఞాత జీవితంలో ఎన్నడూ వెనకడుగు వేయకుండా ప్రజా పోరాటాలకు మార్గం చూపాడని అని అన్నారు పీడిత ప్రజల విముక్తి ప్రతిఘటన పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని నమ్మి ఆచరించాడని అన్నారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ రాజకీయాల వెలుగులో ఆయన అతివాద, మితవాదాలకు వ్యతిరేకంగా బలమైన విప్లవ రాజకీయాల ను నిలబెట్టాడని అన్నారు. ఈ నెల 11న ఖమ్మంలో రవన్న రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ,పార్టీ శ్రేణులు, కవులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో గండు వెంకన్న,చింతమల్ల అంజయ్య,కోడి సైదులు,కోడి వెంకటేశ్వర్లు,బత్తిని సైద ులు, నాగేష్,సం య్యయ్య,ముత్తయ్య,వెంకటేశ్వర్లు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

